ప్రజాశక్తి

గురువారం 11 జూలై 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా









విజయవాడ, మచిలీపట్నంలో నిరసన తెలుపుతున్న కార్మికులు, ఉద్యోగులు, స్కీం వర్కర్లు

నిరసన గళం

- జాతీయ కోర్కెల దినం విజయవంతం
- ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో ధర్నాలు

జాతీయ కోర్కెల దినం విజయవంతమైంది. దీనిలో భాగంగా ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల వ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులు, స్కీం వర్కర్లు నిరసనలు చేపట్టారు. ఉద్యోగులు, సిపిఎస్, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులు, కంటింజెంట్, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజన, ఎన్‌హెచ్‌ఎం, ఎస్‌ఎస్‌ఎ, వెలుగు, 108, 104, ఆయుష్ తదితర పథకాల సిబ్బంది, అసంఘటిత రంగంలోని బిల్డింగ్, హమాలి, ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఇచ్చిన దేశవ్యాప్త పిలుపుమేరకు రెండు జిల్లాల్లో పలుచోట్ల నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి, ప్రైవేటీకరణ, డిమోనిటైజేషన్ (నగదు బదిలీకరణ) ఆపాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులందరికీ ఉద్యోగ భద్రతతోపాటు నెలకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలని, రవాణా కార్మికులకు ఉరితాడుగా మారిన భారతీయ న్యాయ సంహిత చట్టాలను ఉపసంహరించుకోవాలని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపాలని కోరారు. కార్మికులకు అండగా ఉండే కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేసి యాజమాన్యాలకు అనుకూలంగా ఉండేలా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీలకు కేంద్రం అండగా నిలుస్తోందన్నారు. దీంతో కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం కూడా ఇచ్చే పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయకపోవటం దుర్మార్గమన్నారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)






నీటిని విడుదల చేస్తున్న మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు; చిత్రంలో మంత్రులు కొల్లు రవీంద్ర, కె.పి.సారథి తదితరులు

సాగునీటి పథకాల అభివృద్ధికి చర్యలు : మంత్రి నిమ్మల

కృష్ణా తూర్పు కాల్వకు నీరు విడుదల

ప్రజాశక్తి - విజయవాడ : నిర్లక్ష్యానికి గురైన పట్టిసీమతోపాటు తాడిపూడి, పురోషోత్తపట్నం, పుష్కరల అభివద్ధికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. బుధవారం మంత్రి నిమ్మల కృష్ణా తూర్పు డెల్టా కాల్వకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయవాడ ప్రకాశం బ్యారేజీ కష్ణా తూర్పు డెల్టా హెడ్ రెగ్యులేటర్ వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి నిమ్మల మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ముందుచూపుతో పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారని చెప్పారు. దీంతో గోదావరి జలాలు కృష్ణానదికి చేరి దాదాపు 13 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల నుండి 40 లక్షల మంది వరకు తాగునీరు అందించేందుకు వీలవుతోందన్నారు. ప్రస్తుతం పట్టిసీమ నుంచి 6,500 క్యూసెక్కుల నీరు విడుదలవుతోందన్నారు. మరో 500–600 క్యూసెక్కుల తాడిపూడి నీరు కూడా దీనికి తోడవుతోందని వివరించారు. ఈ నీటిని తొలి ప్రాధాన్యంగా తాగునీటికి, ఆ తర్వాత ఖరీఫ్ నారుమళ్లకు ఉపయోగించుకోవాలని సూచించారు. తూర్పు డెల్టాలో ఎన్‌టిఆర్, కష్ణా, ఏలూరు జిల్లాల్లో 7.38 లక్షల ఎకరాలకు (మిగతా 2లో)



కృష్ణా బ్యాంగిల్స్ గోడౌన్‌లో ఎగసి పడుతున్న మంటలు

విజయవాడలో భారీ అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - వన్‌టౌన్, విజయవాడ : వన్‌టౌన్ కాళేశ్వరరావు మార్కెట్ చిట్టూరు కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న మహవీర్ వెరైటీస్ షాపులో బుధవారం అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఎసి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ఈ అగ్నిప్రమాదంలో గిఫ్ట్ ఆర్టికల్స్ అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సుమారు రూ.3 లక్షల మేర ఆస్తినష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. అగ్నిమాపక డిజి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మంటలను అదుపుచేయడానికి అగ్నిమాపక సిబ్బంది రెండు గంటలు శ్రమించాల్సి వచ్చింది.



కృష్ణా బ్యాంగిల్స్ గోడౌన్‌లో అగ్నికి ఆహుతైన సరుకు



కౌన్సిల్‌లో వైసిపి, టిడిపి సభ్యుల వాగ్వాదం, కలుషిత నీటి బాటిల్‌తో మేయర్ భాగ్యలక్ష్మి పోడియం వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు

అతిసారపై ఆగ్రహం

- విఎంసి కౌన్సిల్ తీవ్రస్థాయిలో వాదోపవాదాలు
- కలుషిత నీటిపై సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు నిరసన
- వైఫల్యాలపై అధికారపక్షం ఉక్కిరిబిక్కిరి
- అధికారులపై నెట్టేందుకు మేయర్ ప్రయత్నం

ప్రజాశక్తి - విజయవాడ : నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం బుధవారం వాడీవేడీగా సాగింది. పలు అంశాలు అధికార వైసిపి పక్షాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. అతిసార, పారిశుధ్యం, మంచినీరు తదితర అంశాలపై సభ్యులు పార్టీలకతీతంగా స్పందించారు. దీంతో అధికారపక్షం తప్పు తనదికాదన్నట్లు అధికారులపై నెట్టే ప్రయత్నం చేసింది. మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన బుధవారం విజయవాడ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. నగరంలో అతిసారతో తొమ్మిది మంది మృత్యువాతపడినా బాధిత కుటుంబాలకు ఒక్కపైసా చెల్లించకపోవడంపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. నీటి కాలుష్యాన్ని అరికట్టడంతో పాలకపక్షం విఫలమైందని నిరసన తెలిపారు. దీంతో అధ్యక్షస్థానంలో ఉన్న మేయర్ సమస్యలకు తాము కారణం కాదన్నట్లు ఆత్మరక్షణ ధోరణిలో వ్యవహరించారు. పలు అంశాల్లో పాలనా వైఫల్యాలు, ప్రజల ఇబ్బందులు, భారాలు, నిధుల కొరతపై స్వపక్ష వైసిపి సభ్యులతోపాటు ప్రతిపక్ష టిడిపి, సిపిఎం సభ్యులు కౌన్సిల్లో తీవ్రస్థాయిలో గళం విప్పారు. అధికారపక్షాన్ని నిలదీశారు. ఈ నేపథ్యంలో మేయర్ అధికారులను లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యానాలు చేశారు. పని తీరు మార్చుకోవాలన్నట్లు మాట్లాడారు.

రాష్ట్రంలో మారిన రాజకీయాల నేపథ్యంలో కౌన్సిల్ అజెండాపై అధికార వైసిపితోపాటు ప్రధాన ప్రతిపక్షం టిడిపి సభ్యులకు మాట్లాడటానికి మేయర్ అవకాశం కల్పించారు. అయితే ఎంతో ప్రాధాన్యత, విలువైన అంశాలపై మాట్లాడుతున్న సిపిఎం ఫ్లోర్‌లీడర్‌పై అడుగడుగునా అసహనం వ్యక్తం చేస్తూ నిలువరించే ప్రయత్నం చేశారు. అజెండా అంశాలపై ఉదయం సమయంలో కొంత వరకు సభ్యుల మధ్య చర్చ జరిగినా, భోజన విరామం తర్వాత అత్యధిక అంశాలపై చర్చ జరగలేదు. వైసిపి ఫ్లోర్‌లీడర్ స్థానంలో ఉన్న డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ అంశాలను చదువుకుంటూ వెళ్లిపోయారు. కలుషిత నీటిపై సభ్యుల మధ్య సుదీర్ఘమైన చర్చ సాగింది. గత రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక అధికార



బూదవాడలో బాణావత్ స్వామి అంతిమయాత్ర; భార్యకు చెక్కు అందిస్తున్న ఎస్‌టి కమిషన్ సభ్యులు వదిత్య సోమా నాయక్; నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ తాతయ్య; వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్ తదితరులు (దిగువన మూడు చిత్రాలు)

పెరిగిన అల్ట్రాటెక్ మృతులు

బూదవాడలో బాణావత్ స్వామి అంత్యక్రియలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామంలోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఈనెల 7న జరిగిన ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య రెండుకు చేరింది. ప్రమాదం జరిగిన ఈనెల 7న ఆవుల వెంకటేష్ అనే కార్మికుడు మరణించగా, మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాణావత్ స్వామి మంగళవారం రాత్రి ప్రాణాలు విడిచాడు. బుధవారం స్వామి అంత్యక్రియలు నిర్వహించారు.

అల్ట్రాటెక్‌పై కేసు నమోదు చేయాలి

ఎస్‌టి కమిషన్ సభ్యులకు సిఐటియు నేతల వినతి

ప్రమాదానికి కారణమైన అల్ట్రాటెక్ యాజమాన్యంపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ కోరారు. యాజమాన్యాన్ని వెంటనే అరెస్ట్ చేయాలని విజ్ఞప్తి చేశార. ఈ మేరకు పట్టణంలోని (మిగతా 2లో)

పెరిగిన అల్ట్రాటెక్ మృతులు

రోడ్లు, భవనాల అతిథి గృహంలో ఎస్‌టి కమిషన్ సభ్యులు వదిత్య సోమా నాయక్‌ను సిఐటియు నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు. మరణించిన, గాయపడిన కుటుంబాల వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఇంత వరకు ఎటువంటి నష్టపరిహారం ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. గ్రామస్తులపై లాఠీఛార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సోమా నాయక్ స్పందిస్తూ.. బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.రామనాథం, షేక్ గౌస్ మియా, బాలు పాల్గొన్నారు.

పంచనామా రిపోర్టు, ఎఫ్ఐఆర్ కాపీని బహిరంగపరచాలి

సిపిఎం జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి డిమాండ్

అల్ట్రాటెక్ ఫ్యాక్టరీలో పంచనామా రిపోర్టును, ఎఫ్ఐఆర్ కాపీని బహిరంగ పరచాలని సిపిఎం జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి డిమాండ్ చేశారు.

అతిసారపై ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

వైసిపి వైఫల్యం వల్లే ప్రజలు అతిసారతో మృత్యువాత పడ్డారని సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు మండిపడ్డారు. దీనికి ప్రధాన కారణం సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేయకపోవడమేనన్నారు. డ్రైనేజీల్లోని మురుగునీరు శిథిలావస్థకు చేరిన మంచినీటి పైప్‌లైన్లలోకి చేరుతోందని, ఈ నీటినే ప్రజలకు సరఫరా చేస్తున్నారని సత్యబాబు నిరసన తెలిపారు. కలుషిత నీటిని బాటిల్లో తీసుకొచ్చి మేయర్‌కు చూపుతూ ఆమె పోడియం వద్ద నిరసన వ్యక్తం చేశారు. పారిశుధ్య సిబ్బంది, పని ముట్లు కొరతగా ఉన్నాయన్నారు. నిధుల కేటాయింపు లేదన్నారు. ఎప్పుడో పంచాయతీనాటి 1955లో వేసిన మంచినీటి పైప్‌లైన్ల ద్వారానే పటమట ప్రాంతానికి మంచినీటిని సరఫరా చేస్తున్నారని, కృష్ణలంక, రాణిగారితోట, రామలింగేశ్వర్‌నగర్, పటమట తదితర ప్రాంతాల ప్రజలు నేటికీ కృష్ణానది నీటికి నోచుకోకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. సరఫరా అవుతున్న బోర్ వాటర్‌కే నెలకు మూడు వేలు చెల్లించాల్సి వస్తోందని టిడిపి సీనియర్ కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ తీవ్రంగా మండిపడ్డారు. డ్రైన్ల పక్కన ఉన్న పైప్‌లైన్లను తొలగించి ప్రత్యామ్నాయంగా మరో పైప్‌లైన్లు వేయాలని వైసిపి కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ కోరారు. పది రోజుల సమయం ఇస్తే మురుగునీరు కలవకుండా మంచినీటి వ్యవస్థను ఓ కొలిక్కి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని విఎంసి ఇన్‌ఛార్జి కమిషనర్, అదనపు కమిషనర్ డాక్టర్ ఎ.మహేష్ సభ్యులకు సమాధానమిచ్చారు. ఇరవై ఏళ్ల క్రితం ఎంతమంది పారిశుధ్య కార్మికులు ఉన్నారో వారితోనే నేటికీ పనిచేయిస్తున్నారని, దీంతో పారిశుధ్యం అధ్వానంగా తయారైందని పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల పెంపునకు ఇటీవల వరకు కమిషనర్‌గా పనిచేసిన స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఫైల్ తయారు చేసి కౌన్సిల్‌లో పెట్టినా నేటికీ అతీగతీ లేకుండా పోయిందని టిడిపి సభ్యులు ముమ్మనేని ప్రసాద్ నిలదీశారు. కార్మికులకు అరకొర వేతనాలు చెల్లిస్తూ వెట్టిచాకిరీ చేయిస్తున్నారని, అయితే ఎవరైనా కార్మికులు మృతి చెందితే మట్టి ఖర్చులు కింద రూ.25 వేలు కూడా ఇచ్చే పరిస్థితిలేదని టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి మండిపడ్డారు. కనీస వేతనాలు ఇవ్వకుండా పని భారం మోపుతూ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని సత్యబాబు ఆందోళన వ్యక్తం చేశారు.

సాగునీటి పథకాల అభివృద్ధికి చర్యలు

సాగునీరుతో పాటు 11 నియోజకవర్గాల పరిధిలో చెరువులను నింపి ప్రజల దాహార్తిని తీర్చేందుకు వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పాల్గొన్నారు.

పాస్ పోర్ట్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, అడవిరావులపాడు గ్రామ కాపురస్థులు ఆకుల వెంకటేశ్వరరావు, తండ్రి సత్యనారాయణ సంబంధించిన పాస్ పోర్ట్ పోయినది. పాస్ పోర్ట్ నెం. **K 9199552**, ఆధార్ నెం. 7067 9070 0040. ఇంటి నుండి జిరాక్స్ నిమిత్తము నందిగామ గాంధీ సెంటర్ కు బైక్ పై వస్తుండగా, మార్గ మధ్యలో పాస్ పోర్ట్ పోయినది. సదరు పాస్ పోర్ట్ దొరికిన వారు సెల్. నెం. 99510 11396 కు కాల్ చేసి ఇవ్వాలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

GENERAL NOTICE
IN THE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE, GUDIVADA
GWOP No. 47/2024

బిట్వీన్ :
సయ్యద్ రబ్బాని .... పిటీషనరు
వర్సెస్
ఆయేషా మతీన్ ... రెస్పాండెంటు

పై ఉదహరించిన GWOP No. 47/2024 దావా నందలి పిటీషనరు అయిన సయ్యద్ రబ్బాని, తండ్రి : సయ్యద్ బాజీ తన సంతానం అయిన 1) అసద్ ఉమర్ రబ్బాని సయ్యద్ 2) ఆయేషానిసా రబ్బాని సయ్యద్ మైనర్లు అయినందున తనకు వారి కస్టడీ ఇప్పించవలసినదిగా కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు ఉంటే తెలుపవలసినదిగా కోరుతూ శ్రీ కోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తం ది. 6-8-2024 తేదీకి వాయిదా వేసినారు. కావున ఆక్షేపణలు వున్న వారు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపు కొనవలసినదిగా తెలియజేయుచున్నాము.

షేక్ అహమతున్నిసా బేగం,
పిటీషనరు తరపు న్యాయవాది,
గుంటూరు. ఎ.పి.
సెల్ నెం. **9885890955**

BEFORE THE HON'BLE VII ADDL. DISTRICT & SESSIONS COURT AT :: VIJAYAWADA
E.P. No. 848 /2020 in A.C. No : 141 /2015

Between:
M/s. SHRIRAM CITY UNION FINANCE LIMITED,
Vijayawada IV Branch.,
Rep. by its Senior Manager,
Mr.M.Kasi Veeranjaneyulu ...DHR
AND
Ch. Naga Raju & 2 others ... Jdr's

To,
JDR No.3 Jamjanam Ravi, S/o. Kotaiah, Hindu, Prop. Of Ravi Binding works, R/o. D.No: 30-20-21, Nehru Street, Near APSPDCL Sub Station, Seetaram puram, Vijayawada.

Please take notice that the above E.P. had filed for recovery of E.P. amount and the Hon'ble Court ordered notice to you and posted the E.P. to 12.07.2024 for your appearance. So you are hereby requested to appear before the above Hon'ble court on 12.07.2024 at 10.30 A.M., in person or through your advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble Court)

KOTARI SRINIVASA RAO,
Advocate for DHR
Vijayawada

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు జిల్లా కోర్టులో
I.A. No. 1017/2022 in O.S. No. 168/2022

Between :
Indian Bank, Moghalrajpuram Branch, Benz Circle, Vijayawada.
Rep by its Branch Manager ... Petitioner
And
Murari Subrahmanya Gangarao & 4 others ..... Respondent No.2

To,
Smt. Murari Pavani, W/o Subrahmanya Ganga Rao, D.No. 59A-8/7-6, Plot No. 53, Sri Vasavi Nagar, Gurunanak Colony, Patamata, Vijayawada, Krishna District.

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్ / వాది బ్యాంక్ వారు రెస్పాండెంట్‌పై తాత్కాలిక ఇంజక్షన్ ఆర్డర్ మంజూరు చేయమని పై కోర్టులో పిటీషన్ దాఖలు చేసుకునియున్నారు. సదరు పిటీషన్‌లో రెండవ రెస్పాండెంట్ ఐన శ్రీమతి మురారి పావని గారికి నోటీసు నిమిత్తం ది. 22-7-2024కి వాయిదా వున్నది. కావున మీరు స్వయంగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరయి ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

విజయవాడ. ఇట్లు
ది. 5-7-2024

డా॥ ధారా సత్యనారాయణ,
వాది బ్యాంక్ తరఫు న్యాయవాది,
డా॥ కిలారు బుచ్చిబాబు రోడ్డు,
మొగల్‌రాజపురం, విజయవాడ-10.
సెల్ : 94403 20435

బహిరంగ ప్రకటన

నా క్లయింటు మరియు కృష్ణా జిల్లా, తోట్లవల్లూరు మండలం, తోట్లవల్లూరు గ్రామ కాపురస్తులు జంపాన పెదశోభనాద్రి గారి భార్య జంపాన మల్లేశ్వరి గారు నాకు ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియచేయునది ఏమనగా

నా క్లయింటు కృష్ణా జిల్లా, తోట్లవల్లూరు మండలం, తోట్లవల్లూరు గ్రామ పంచాయితీ కాపురస్తులు 1) తొట్టెంపూడి వెంకటేశ్వరరావు గారి కుమారుడు తొట్టెంపూడి శివశంకరరావు అనే శివశంకర్, వీరి కుమారులు 2) కృష్ణా జిల్లా, తోట్లవల్లూరు మండలం, తోట్లవల్లూరు గ్రామ పంచాయితీ కాపురస్తులు తొట్టెంపూడి శివశంకరరావు అనే శివశంకర్ గారి కుమారుడు తొట్టెంపూడి రాజశేఖర్ 3) కృష్ణా జిల్లా, తోట్లవల్లూరు మండలం, తోట్లవల్లూరు గ్రామ పంచాయితీ కాపురస్తులు తొట్టెంపూడి శివశంకరరావు అనే శివశంకర్ గారి కుమారుడు తొట్టెంపూడి వి.ఆర్.కె. హరిప్రసాదరావు 4) కృష్ణా జిల్లా, తోట్లవల్లూరు మండలం, తోట్లవల్లూరు గ్రామ పంచాయితీ కాపురస్తులు తొట్టెంపూడి రాజశేఖర్ గారి భార్య తొట్టెంపూడి లక్ష్మీ అనూష, 5) కృష్ణా జిల్లా, తోట్లవల్లూరు మండలం, తోట్లవల్లూరు గ్రామ పంచాయితీ కాపురస్తులు తొట్టెంపూడి వి.ఆర్.కె. హరిప్రసాదరావు గారి భార్య తొట్టెంపూడి లక్ష్మీదుర్గ అను వారి నుండి తోట్లవల్లూరు గ్రామ పంచాయితీ నార్త్ వల్లూరు గ్రామ రీ. సర్వే నెం.302రు ప్లాట్ నెం. 236 దాఖలా య.0-02 సెంట్లు లేక చ.గ. 96లు నివేశన స్థలమును, అందలి పౌండేషన్ వరకు గల నిర్మాణముతో సహా క్రయమును నా క్లయింటుతో స్థిరపర్చుకుని పైవారు విక్రయ స్వాధీన అగ్రిమెంటును ది 01-07-2024న వ్రాసి యున్నారు.

పైన పేర్కొన్న నివేశన స్థలము ది 10-02-2004వ తేదీన నార్త్ వల్లూరు గ్రామ రీ. సర్వే నెం. 302లోని ప్లాట్ నెం. 236 దాఖలా య. 0.02 సెంట్లు లేక చ.గ. 96లు ఖాళీ నివేశన స్థలమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి తరపున తోట్లవల్లూరు మండల రెవిన్యూ అధికారి వారిచే ది డి.ఎమ్.ఆర్.ఒ. 234/2002గా, ఆర్.డి.ఒ. విజయవాడ ఆర్.సి.బి2/ 988/2003గా పట్టా నెం. 9233తో తొట్టెంపూడి శివశంకరరావు అనే శివశంకర్ గారికి మంజూరు చేయబడి యున్నది.

కావున పైన తెల్పిన నివేశన స్థలము గురించి ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు గానీ, క్లయిములు గానీ, కోర్టు కేసులు గాని, ప్రోనోటు బాకీలు గాని, తనఖాలు గాని, బ్యాంకు ష్యూరిటీలుగాని మొదలగునవి ఏమైనా వున్న యెడల అట్టివారు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 10 రోజులలోగా ఈ క్రింద తెలియచేసిన నా అడ్రస్సుకు తగిన వ్రాత పూర్వక ఆధారములతో తెలియపర్చవలెను. గడువు తేదీ దాటిన తదుపరి వచ్చు ఎట్టి అభ్యంతరములు గాని, క్లయిములు గాని, నా క్లయింటును బైండ్ చేయజాలవు అని తెలియ చేయటమైనది.

షెడ్యూలు:- కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా, తోట్లవల్లూరు మండలం, తోట్లవల్లూరు గ్రామ పంచాయతీ ఏరియా లోని నార్త్ వల్లూరు రీ. సర్వే నెం. 302రు లోని ప్లాట్ నెం.236 దాఖలా య.0-02 సెంట్లు లేక చ.గ.96లు నివేశన స్థలము అందలి అసంపూర్ణ కట్టడానికి హద్దులు.
తూర్పు : జంపాన బాలరాజు గారి ప్లాటు నెం.249 దాఖలా ఆస్తి
దక్షిణం : సి.పి. (ప్రభుత్వ ఆస్తి)
పడమర : రోడ్డు
ఉత్తరం : ప్లాట్ నెం.237 దాఖలా ఆస్తి

ఈ హద్దుల మధ్య రీ. సర్వే నెం.302రు లోని ప్లాట్ నెం.236 దాఖలా య.0-02 సెంట్లు లేక చ.గ.96లు నివేశన స్థలము అందలి అసంపూర్ణ కట్టడ ఆస్తి.

ఉయ్యూరు,
తేది:10-7-2024 **ఇట్లు,**

వీరంకి శివప్రసాద్, అడ్వకేట్,
శివాలయం రోడ్డు, ఉయ్యూరు
సెల్: **9849833249**

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు జిల్లా కోర్టులో
O.S. No. 168/2022

Between :
Indian Bank, Moghalrajpuram Branch, Benz Circle, Vijayawada.
Rep by its Branch Manager ... Plaintiff
And
Murari Subrahmanya Gangarao & 4 others Defendant.2

To,
Smt. Murari Pavani, W/o Subrahmanya Ganga Rao, D.No. 59A-8/7-6, Plot No. 53, Sri Vasavi Nagar, Gurunanak Colony, Patamata, Vijayawada, Krishna District.

పై నెంబరు దావా వాది బ్యాంక్ వారు మీపై మరియు ఇతరులపై పై నెంబరు కోర్టులో ది.18-5-2022 తేదీన గుణదల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిష్టర్ కాబడిన విక్రయ దస్తావేజు నెం. 4051/2022 డాక్యుమెంట్‌ను క్యాన్సిల్ చేయమని పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు అనగా రెండవ ప్రతివాది మురారి పావని గారికి ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకునే నిమిత్తం. ది. 22-7-2024 ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరయి ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

విజయవాడ. ఇట్లు
ది. 5-7-2024

డా॥ ధారా సత్యనారాయణ,
వాది బ్యాంక్ తరఫు న్యాయవాది,
డా॥ కిలారు బుచ్చిబాబు రోడ్డు,
మొగల్‌రాజపురం, విజయవాడ-10.
సెల్ : 94403 20435

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు జిల్లా కోర్టులో
I.A. No. 1018/2022 in O.S. No. 168/2022

Between :
Indian Bank, Moghalrajpuram Branch, Benz Circle, Vijayawada.
Rep by its Branch Manager ... Petitioner
And
Murari Subrahmanya Gangarao & 4 others ..... Respondent No.2

To,
Smt. Murari Pavani, W/o Subrahmanya Ganga Rao, D.No. 59A-8/7-6, Plot No. 53, Sri Vasavi Nagar, Gurunanak Colony, Patamata, Vijayawada, Krishna District.

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్ / వాది బ్యాంక్ వారు రెస్పాండెంట్‌పై దావా షెడ్యూల్ దాఖల ఆస్తిని ఇతరులకు విక్రయించకుండా, తనఖాలు చేయకుండా మరియు ఇతర పరిహారము కోరుచూ పై నెంబరు పిటీషన్ దాఖలా చేసుకొని యున్నారు. సదరు పిటీషన్‌లో రెండవ రెస్పాండెంట్‌కు అనగా మురారి పావని గారికి నోటీసు నిమిత్తం ది. 22-7-2024కి వాయిదా వున్నది. కావున సదరు రెండవ రెస్పాండెంట్ స్వయంగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరయి ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును. ఇందుమూలంగా తెలియజేయడమైనది.

విజయవాడ. ఇట్లు
ది. 5-7-2024

డా॥ ధారా సత్యనారాయణ,
వాది బ్యాంక్ తరఫు న్యాయవాది,
డా॥ కిలారు బుచ్చిబాబు రోడ్డు,
మొగల్‌రాజపురం, విజయవాడ-10.
సెల్ : 94403 20435

పోయినది

మా క్లయింట్లు, కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, గన్నవరం గ్రామ కాపురస్తులు నర్రా ప్రసాదు గారి కుమార్తెలు (1) నర్రా కనకలక్ష్మి (2) శాలివిరేఖ లు ఇచ్చిన వివరముల ప్రకారం తెలియజేయునది.

మా క్లయింట్లు ఇరువురికీ వారి తండ్రిగారు నర్రా ప్రసాద్ ది. 19-4-2008న గన్నవరం గ్రామం ఆర్.ఎస్. నెం. 423/2లో అప్పుడు వార్డు నెం. 10 డోర్ నెం. 10 గా చలామణి అగుతున్నటువంటి నివేశన స్థలం య 0-16 1/2 ట్లు లేక చ.గ. 798.6 Or చ.మీ. 670.824 వగయిరాలలో ఉత్తరం వైపు ఆర్‌సిసి డాబా ఇంటి పోర్షన్ వ్రాయించి ఇచ్చినారు. సదరు ఆస్తిని అన్ రిజిష్టర్ దఖలు పత్రం ద్వారా సంక్రమింప జేశారు. ఈఆస్తికి లింకు దస్తావేజు ది. 1-9-1992న మా తాతగారూ, మా నాన్నగారు వ్రాసుకున్న పార్టీషన్ దస్తావేజు నెం. 3563/1992, మాకు ఫొటోస్టాట్ అవసరమై మా ఇంటి నుంచి బయలుదేరి విజయ పాలబూత్ ఎదురుగా గల మూడు బొమ్మల ప్రక్కన శివ ఫొటోస్టాట్ కి వెళుతున్న తరుణంలో 01-07-2024వ తేదీన దారిలో జారిపోయినది. వెంటనే మేము వచ్చిన దారివెంట ఎంత వెదికిననూ కనిపించలేదు. దారిలో వచ్చేపోయే వారికి అడిగిననూ మేము చూడలేదు అన్నారు. కావున యావన్మందికి తెలియజేయునది ది. 1-9-1992 పార్టీషన్ దస్తావేజు నెం. 3563/1992 ఎవరికిని దొరికిన యెడల క్రింది అడ్రస్‌కు తెచ్చి ఇచ్చి మంచి పారితోషికం పొందగలరని కోరుచున్నాము.

గన్నవరం
ది.10-7-2024 **ఇట్లు**

జి.యస్.ఆర్.మూర్తి,
కోసూరు సుబ్రహ్మణ్యేశ్వరరావు,
పి.వై.క్లైవ్,
పి.వెంకటేశ్వర్లు
న్యాయవాదులు,
గాయత్రి మందిరం దగ్గరలో, గన్నవరం-521101.
సెల్ : 9885048888, 9848619545.

మహారాజశ్రీ అవనిగడ్డ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
O.S. No. 140/2022

Between :
చెన్ను వీరప్రసాద్ తండ్రి : బసవ నారాయణ మూర్తి, R/o పులిగడ్డ గ్రామం, అవనిగడ్డ మండలం, కృష్ణాజిల్లా ..... వాది
వర్సెస్
షేక్ బాషీద్‌బాబ తండ్రి : గౌస్, గవర్నమెంట్ ఎంప్లాయి, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ లస్కర్, 7వ వార్డు, అవనిగడ్డ గ్రామం, అవనిగడ్డ మండలం, కృష్ణాజిల్లా. ..ప్రతివాది

మీపై పై కోర్టులో పై నెంబరు గల దావా దాఖలు చేసియున్నాము. సదరు దావాలో మీకు ఎట్టి అభ్యంతరాలువ ఉన్న యెడల ది. 18-7-2024వ తేదీన ఉదయం 10-30 గం.ల నుండి సాయంత్రం 5-50 గం.ల లోపు పై కోర్టువారు పిలిచినపుడు, స్వయంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గానీ కోర్టువారి యెదుట హాజరై అభ్యంతరములు తెలుపగలరు. లేనిచో మీపై దావా గ్రంథములు నడిపించెదరు.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

అవనిగడ్డ.
ది.10-7-2024 **ఇట్లు**

పడమట రాధాకృష్ణ
న్యాయవాది, అవనిగడ్డ.

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
మార్కాపురం, ప్రకాశం జిల్లా.
ఐ.ఎ. నెం: 16/2023
ఇన్
ఎ.ఎస్. నెం: /2023

చెల్లు సూర్యనారాయణ మరియు ఇతరులు .... అప్పిలెంట్స్
వర్సెస్
గొంట్ల వెంకట సూర్యనారాయణ (చనిపోయినందున) కోటెపాకుల బాల వెంకట జగదీష్ మరియు ఇతరులు .... రెస్పాండెంట్స్

టు,
ఆర్3), కొలిపాకుల అరుణ,
భర్త: లేట్ బాల వెంకట తానాజి,
వయసు: 52 సం॥
నివాసం: డోర్ నెం: 9-63-80,
హమీద్ లైన్, కొత్తపేట, విజయవాడ టౌన్,
కృష్ణా జిల్లా
ఆర్4), కొలిపాకుల బాల వెంకట అమరనాథ్
తండ్రి: లేట్ బాల వెంకట తానాజి,
వయసు: 32 సం॥,
రిప్రజెంటెడ్ బై జి.పి.ఎ. ఏజెంట్
కొలిపాకుల అరుణ, భర్త: లేట్ బాల వెంకట తానాజి
నివాసం: డోర్ నెం: 9-63-80, హమీద్ లైన్,
కొత్తపేట, విజయవాడ టౌన్, కృష్ణా జిల్లా.
ఆర్5), కొలిపాకుల బాల వెంకట రవికుమార్
తండ్రి: లేట్ బాల వెంకట తానాజి,
వయసు: 32 సం॥
నివాసం: డోర్ నెం: 9-63-80,
హమీద్ లైన్, కొత్తపేట, విజయవాడ టౌన్,
కృష్ణా జిల్లా.
ఆర్6), కొలిపాకుల వెంకట జయరామ్
తండ్రి: లేట్ బాల వెంకట తానాజి,
వయసు: 28 సం॥
నివాసం: డోర్ నెం: 9-63-80, హమీద్ లైన్,
కొత్తపేట, విజయవాడ టౌన్, కృష్ణా జిల్లా.

పై నెంబరు అప్పీలు దావాను అప్పిలెంట్స్, రెస్పాండెంట్స్ మీద అప్పీలు దావా వేసియున్నారు. తేదీ: 18-8-2022న సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, దరిశి, ఓ.ఎస్. 137/2014 డిక్రీ మీద అప్పిలెంట్స్ నెంబరు 3నుండి6 వరకు మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నుంచి ఐ.ఎ. నోటీసులు పంపిననూ తీసుకొనకుండా కాలాయాపన చేయు చున్నారు. కావున కోర్టు వారు మీకు ఐ.ఎ. నోటీసులు పేపరు ప్రకటన ద్వారా జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున వాయిదా 29-07-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియ జేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 29-07-2024

మధిరె శ్రీరామిరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9440183063.


గుడివాడలో మానవహారం


బంటుమిల్లిలో...


గుడ్లవల్లేరులో...


అవనిగడ్డలో...

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం


పమిడిముక్కలలో తహాశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

జాతీయ కోరికల దినోత్సవంలో భాగంగా బుధవారం కృష్ణాజిల్లా వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో డిమాండ్స్ డే కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్చడంపై నిరసన వ్యక్తం చేశారు. పలుచోట్ల నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. స్కీం వర్కర్లను, అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ విధానాలు విరమించాలని, విశాఖ స్టీల్‌ను పూర్తి సామర్థ్యంతో నడపాలని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని నినాదాలు చేశారు.

డిమాండ్స్ డేలో సిఐటియు నేతల పిలుపు

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడలో సిఐటియు ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం వద్ద డిమాండ్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తహాశీల్దార్‌కు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, పట్టణ కార్యదర్శి టి లక్ష్మణరావు, కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి రేపానికొండ, అధ్యక్షులు దాసు శ్యాంప్రసాద్, వడ్డెర ఉత్తదారుల సంఘం పట్టణ నాయకులు చంద్రగిరి శివనాగమల్లేశ్వరరావు, కష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు దాసు శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం దగ్గర మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అధ్యక్ష కార్యదర్శులు యెండూరి గీత, తూమేటి వాసణి, సెక్టార్ నాయకులు చల్లపల్లి నిర్మల జ్యోతి, కనుమూరు త్రివేణి తదితరులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షురాలు మేకల జయలక్ష్మి, కౌలు రైతు సంఘం మండల నాయకులు బి.వి.శ్రీనివాసరావు, బొగ్గవరపు కోటేశ్వరరావు, కెవిపిఎస్ మండల అధ్యక్షులు మేకల ఏసురత్నం పాల్గొన్నారు. కౌతవరం పిహెచ్‌సి వద్ద ఆశ వర్కర్లు ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ సెంటర్ అధ్యక్షురాలు జె.ఇందిరా, బి.కమలకుమారి, బి.వరలక్ష్మి, ఎస్.స్వర్ణలత సుజాత పాల్గొన్నారు. **గన్నవరం:** గన్నవరంలో కార్మికులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బెజవాడ తాతబ్బాయి, మిరప నాగేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు పాల్గొన్నారు. బాపులపాడు మండల కేంద్రమైన హనుమాన్ జంక్షన్‌లో కార్మికులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లి ఆంజనేయులు, బేతా శ్రీనివాసరావు, రాజనాల సురేష్ పాల్గొన్నారు. **కంకిపాడు:** కంకిపాడులో కార్మిక సంఘాల నాయకులు తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి తాడంకి నరేష్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.కుమారి, రమ, యలమంద పాల్గొన్నారు. **పెనమలూరు:** పెనమలూరులో తాడిగడప మున్సిపల్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి యు.త్రిమూర్తులు, ఎస్‌కె మస్తాన్‌వలి, ఎస్‌కె ఖాశీం, పి.శ్రీనివాసరావు, సిహెచ్.రాంబాబు పాల్గొన్నారు. **మొవ్వ:** స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కాకి రాజశేఖర్, నాయకులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, డి.రాజరత్నం, టి.వేదవతి పాల్గొన్నారు. **ఉంగుటూరు**: మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కడవకొల్లు రామరాజు, కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టివి లక్ష్మణస్వామి, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి:** స్థానిక బస్టాండ్ సమీపంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరిముల్లా, వెనిగళ్ల వసంతరావు, జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు వాకా రామచంద్రరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు పాల్గొన్నారు. **బంటుమిల్లి:** లక్ష్మీపురం సెంటర్లో కార్మికులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పరుచూరి ధనశ్రీ, సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్ నుండి ఎండిఓ ఆఫీస్ వరకు ప్రదర్శనగా వెళ్లి పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌కు అర్జీ అందజేశారు. **పమిడిముక్కల:** స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బండపల్లి రాజేష్ పాల్గొన్నారు. అనంతరం తాసిల్దార్ కెవి సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. **ఉయ్యూరు:** కార్మికులు నిరసన తెలిపి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకుడు బి.రాజేష్ పాల్గొన్నారు. **కలెక్టరేట్ (కష్ణా):** బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జయరావు మాట్లాడుతూ గతంలో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యం.పోలినాయుడు, కోశాధికారి బి సుబ్రహ్మణ్యం, కొడాలి శర్మ, బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.వి.గోపాలరావు, అంగన్వాడీ జిల్లా కార్యదర్శి ఎ.రమాదేవి పాల్గొన్నారు. **ఘంటసాల :** సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా, ప్రాజెక్ట్ నాయకురాలు ఎస్ విజయలక్ష్మి, ఆటో నాయకులు పడవల బాబురావు, కొడాలి వెంకటేశ్వరావు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** అవనిగడ్డ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నాలుగు మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో సూపర్వైజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గాదె సుశీల, అన్నపురెడ్డి నాగమణి పాల్గొన్నారు. **పెదపారుపూడి:** పెదపారుపూడి సచివాలయం వద్ద ధర్నా అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విల్సన్, ఇంటి రాజు, బి.రమణమ్మ, ఎస్.జ్యోతి పాల్గొన్నారు. **పామర్రు:** పామర్రు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పామర్రు డివిజన్ సిఐటియు కార్యదర్శి ఒ.గంగాధర్ ప్రసాద్, పెదబాబు, ఉమారాణి, నాగ సావిత్రి పాల్గొన్నారు. **మోపిదేవి:** మోపిదేవిలో జరిగిన కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.రాజశేఖర్ సిపిఎం మండల కార్యదర్శి బండి ఆదిశేషు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బెజవాడ నాగేశ్వరరావు, సిఐటియు మండల అధ్యక్షురాలు రామలక్ష్మి పాల్గొన్నారు.


చల్లపల్లిలో...


గుడివాడలో...


ఘంటసాలలో...


గన్నవరంలో...


పెనమలూరులో...


జంక్షన్‌లో...


కంకిపాడులో...


మొవ్వలో...


పామర్రులో...


పెదపారుపూడిలో...


ఉయ్యూరులో...

హుండీ ఆదాయం రూ. 3.36 కోట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి మహామండపం ఆరో అంతస్తులో బుధవారం హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది. 20 రోజులకు సంబంధించిన హుండీలను లెక్కించగా నగదు రూ.3,36,59,796 లు, బంగారం 436 గ్రాములు, వెండి 6 కేజీల 060 గ్రాములు యాత్రికులు హుండీ ద్వారా సమర్పించుకున్నారు. విదేశీ కరెన్సీ ద్వారా యుఎస్ఏ-1300 డాలర్లు, యుకే- 85 పౌండ్లు, ఆస్ట్రేలియా - 7 డాలర్లు, ఓమన్ - 2.5 రియాల్స్, కెనడా - 80 డాలర్లు, యుఎఇ- 295 దిర్హమ్స్, కువైట్ - 6.25 దినార్, ఖతార్- 8 రియాల్స్, సింగపూర్ - 12 డాలర్లు, సౌదీ - 100 రియాల్స్, యూరప్ - 10 యూరోలు, మలేషియా - 118 రింగట్స్, న్యూజిలాండ్ - 70 డాలర్లు, థాయిలాండ్ - 80 భట్స్, బెహ్రెయిన్ - 15.5 దినార్లు యాత్రికులు కానుకల రూపంలో సమర్పించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్. రామారావు బుధవారం తెలిపారు. ఆన్‌లైన్ ఈ- హుండీ ద్వారా రూ.1,91,787లు యాత్రికులు చెల్లించుకున్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఈవో కె.ఎస్. రామారావు, అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, వన్‌టౌన్ పోలీసు సిబ్బంది, అమ్మవారి సేవా దారులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సెక్యూరిటీ విభాగం పరిశీలన



దుర్గగుడిలో విభాగాలను పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానంలో ఈనెల 9వ తేదీ ఆలయ ఇఒ కెఎస్ రామారావు అధ్యక్షతన దేవస్థానంలో సెక్యూరిటీ వ్యవస్థను బలోపేతం చేయుటలో భాగంగా పలు విషయాలపై ఇంజినీరింగ్, పోలీస్ శాఖ, ఇంటెలిజెన్స్, ఆక్టోపస్, అగ్నిమాపక శాఖ అధికారులతో సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించి చర్చించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో బుధవారం సంబంధిత అధికారులందరూ కలిసి క్షేత్ర స్థాయిలో అన్ని ప్రదేశాలను పరిశీలించి, అనంతరం గ్రౌండ్ ఫ్లోర్‌లో సమావేశమై సంబంధిత విషయాల గురించి సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో సిఎస్‌డబ్ల్యు డీసీపీ ఏబిటిఎస్ ఉదయరాణి, ఆలయ ఈఈ లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమ, వెస్ట్ జోన్ డీసీపీ హరికృష్ణ, ఎసిపి వెస్ట్ మురళీకృష్ణా రెడ్డి, ఇంటెలిజెన్స్ డిఎస్‌పి బాలసుబ్రమణ్యం, ట్రాఫిక్, అగ్నిమాపక, ఆర్‌అండ్‌బి, వివిఎసి, ఎలక్ట్రికల్ తదితర విభాగాల అధికారులు, ఆలయ ఇంజినీరింగ్ అధికారులు, సహాయ కార్యనిర్వాహణాధికారులు వన్‌టౌన్ సీఐ, ఆఆయ ఎస్పీఎఫ్ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

మత్స్య ఉత్పత్తులపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని ఎస్‌జిఎస్ కాలేజీ సమీపంలో గల ఫిష్ ఆంధ్ర మినీ అవుట్ లెట్‌లో ఫిష్ ఆంధ్రాలో మత్స్య ఉత్పత్తులపై అవగాహన సదస్సుని మత్స్య శాఖ ఇన్‌స్పెక్టర్ బి.శ్యామ్‌లెనిన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. జగ్గయ్యపేట మత్స్య శాఖ ఇన్‌స్పెక్టర్ బి.శ్యామ్ లెనిన్ బాబు మత్స్య ఉత్పత్తులపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కె.రంగారావు, ఫిషరీ అసిస్టెంట్ ఎస్.రామకృష్ణ, దివి గోపీనాథ్ మాట్లాడుతూ చేపలు తినటం వల్ల వచ్చే లాభాలు గురించి వివరించారు. అన్ని మాంసాల కన్నా తక్కువ సమయంలో జీర్ణం అయ్యే ఏదైనా ఉందంటే అది చేప మాంసం మాత్రమేనని, కల్తీ లేని సముద్రపు ఫుడ్ మాత్రమేనని, చేపలను ప్రతిరోజు ఆహారంగా తీసుకోవడం వల్ల అనేక లాభాలున్నాయని అన్నారు. ఇప్పుడు సామాన్యుని దగ్గరకి కూడా సముద్రం ఫుడ్ మత్స్య శాఖ వారు ఏర్పాటు చేశారని, చేపలను ఆహారంగా తీసుకునే వారికి ఇతర మాంసాహారంగా తీసుకునే వారికి పోల్చిచూస్తే చాలా వ్యత్యాసం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, గోపీనాథ్, రంగారావు, ఫిష్ ఆంధ్రమినీ అవుట్లెట్ ప్రొపరేటర్ కరిసే.మధు నాగయ్య, సాగర్, అనిల్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపి కేశినేని చిన్నికి స్వాగతం



ప్రజాశక్తి - నందిగామ : ఎంపి హోదాలో మొదటిసారిగా నందిగామ నియోజకవర్గానికి విచ్చేసిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)కు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. నందిగామ వై జంక్షన్ దగ్గర ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అక్కడ నుంచి కాకాని నగర్‌లోని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయానికి ర్యాలీగా చేరుకున్నారు. ఎంపి కేశినేని శివనాథ్‌ను కలిసి అభినందనలు తెలిపేందుకు పట్టణ కౌన్సిలర్లు, నాయకులు తరలివచ్చారు. వేదాద్రి ఎత్తిపోతల పథకం మరమ్మతుల గురించి టిడిపి సీనియర్ నాయకులు నెలకుదిటి నాగేశ్వరరావు ఎంపిని కోరగా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

దోమల నివారణకు చర్యలు



పిచికారీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - విసన్నపేట : స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో ఆరోగ్య విస్సన్నపేట లక్ష్యంగా గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి దోమల నియంత్రణకు పిచికారి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య సమస్య పరిష్కారానికి అందరికీ ఆరోగ్యం అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి ఓలేటి దుర్గారావు, ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి, ఇఒ హరికృష్ణ పట్టణ వైసిపి అధ్యక్షులు నెక్కలపు వెంకట కుటుంబరావు, ఎంపిటిసి గద్దల మల్లయ్య, సానం నాగేంద్రరావు, కోట శ్రీను కరిమా విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ ఎనర్జీడే

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని చిన్న మోదుగు పల్లి గ్రామంలో ఎంపిపి పాఠశాలలో గ్లోబల్ ఎనర్జీ ఇండిపెండెన్స్ డే నిర్వహించారు. సాంప్రదాయ శక్తి వనరులు ప్రత్యామ్నాయ మార్గాలను విద్యార్థులు ప్రాజెక్టు రూపంలో ప్రదర్శించారు. సోలార్ ఎనర్జీ, అవసరాలకు, వ్యవసాయానికి, గృహ ఉపకరణాలకు ఉపయోగించుకునే దానిపై పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మార్కపూడి జయశ్రీ తెలిపారు. అనంతరం క్షేత్ర పర్యటనలో భాగంగా దగ్గర ఉన్న పొలాల్లో ఏర్పాటుచేసిన సోలార్ ప్యాలెన్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కుర్చీలు, మ్యాట్లు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న పచ్చిశెట్టి వనజాక్షి పాఠశాలకు అవసరమైన కుర్చీలు 25, ప్లాస్టిక్ మ్యాట్లను అందజేశారు. తమ సొంత ఖర్చుతో 25 మంది విద్యార్థులకు వీటిని బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి.పద్మలత మాట్లాడుతూ స్కూల్ సిబ్బందికి కూడా వాటర్ ఫిల్టర్ అందించడంపై వనజాక్షిని అభినందించారు. ఫిడిఎస్ కె.రిజ్వానా, తోటి ఉపాధ్యాయులు వనజాక్షిని అభినందించారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. బందరు పార్లమెంటు సభ్యులు బాలశౌరితో పాటు బిపిసిఎల్ సిఎండి కృష్ణకుమార్ దుర్గమ్మదర్శనార్థం విచ్చేశారు. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి, ప్రస్తుత కాళేశ్వరం ప్రాజెక్టు ఎంక్వయిరీ చైర్మన్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ దంపతులు దర్శనానికి విచ్చేశారు. వీరికి ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శనం కల్పించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రములు, చిత్రపటం అందజేశారు. అనంతరం మంత్రి చండీ యాగశాలను దర్శించుకున్నారు.

ఉచిత ఇసుకపై దుష్ప్రచారం

ప్రజాశక్తి - భవానీపురం : కూటమి ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానాన్ని ఓర్వలేని వైసిపి నాయకుల దుష్ప్ర చారాన్ని తిప్పి కొట్టాలని జనసేన పార్టీ 42వ డివిజన్ అధ్యక్షులు తిరుపతి అనూష సురేష్ తెలిపారు. కూటమి చెప్పిన విధంగానే ఉచిత ఇసుక విధానాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకుస్తే, అది జీర్ణించుకోలేని వైసిపి నాయకులు సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాన్ని చేయటంపై బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం లోడింగ్ చార్జీలు, ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు చెల్లించుకుని ఇసుక తీసుకు వెళ్ళమని ఆదేశాలు జారీచేస్తే, కొంతమంది వైసిపి నాయకులు ఈ ఉచిత ఇసుక విధానాన్ని తప్పుబట్టడం అవివేకమన్నారు.

శ్రావణికి పలువురి నివాళి



నివాళులర్పిస్తున్న వెలంపల్లి, తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అత్తింటివారి ఆరళ్లకు బలైపోయిన నాగుల వంచ శ్రావణికి పలువురు నాయకులు నివాళు లర్పించారు. బుధవారం శ్రావణి సంస్మరణ కార్యక్రమం బంగారయ్యకొట్టు సందులోని ఆమె స్వగృహం వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ శ్రావణి సంఘటనలో ఆమెకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకునేలా కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, అత్తులూరి పెద్దబాబు, తెలుగుదేశం రాష్ట్ర నాయకులు నాగుల్ మీరా, 48వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరాబత్తుల రమణ, టిడిపి నాయకులు, విద్యావేత్తలు, నాయిబ్రాహ్మణసంఘం నాయకులు పాల్గొన్నారు.

ఇకెవైసికి క్యూ



క్యూలో నిలబడిన లబ్ధిదారులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని చిల్లకల్లు రోడ్డులో గల హెచ్‌పి గ్యాస్ కార్యాలయంలో లబ్ధిదారులు ఇకెవైసి చేయించుకునేందుకు క్యూ లైన్‌లో నిలబడి ఇబ్బందులు గురవుతున్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి మూడు సిలిండర్లు ఇస్తామని చెప్పటంతో ఈకేవైసీ చేయించుకుంటేనే గ్యాస్ సిలిండర్లు వస్తాయని, ఈకేవైసీకి ఈ నెలాఖరు వరకు మాత్రమే అవకాశం ఉందని లబ్ధిదారులు ఈకేవైసీ చేయించుకునేందుకు తొందరపడుతున్నట్లు తెలుస్తుంది. హెచ్.పీ గ్యాస్ యాజమాన్యాన్ని దీనిపై వివరణ కోరగా ఈకేవైసీ చేయించుకొనుటకు గడువు ఏమీ లేదని అన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చేస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులు తమ గ్యాస్ ఏజెన్సీ నెంబర్‌కు ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు లింక్ చేయటం వంటివి, తంబ్ వేయటం, వివరాలను కంప్యూటర్‌లో అప్ లోడ్ చేయటం జరుగుతుందని దీనితో ఆలస్యం అవుతుందని తెలిపారు. తాము గ్యాస్ ఏజెన్సీ పరిధిలో 32 వేల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని వీటిలో 20 వేల వరకు హెచ్.పీ గ్యాస్ వినియోగదారుల వివరాలను అప్లోడ్ చేశామని, 15 గ్రామాలలో తమ సిబ్బంది వినియోగదారుల ఇకెవైసి చేస్తున్నారని తెలిపారు.

పంట పొలాలకు నీరు విడుదల

ప్రజాశక్తి - భవానీపురం : మైలవరం నియోజకవర్గం గొల్లపూడి గ్రామంలో కృష్ణా నది నీటిని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు బుధవారం ముస్తాబాద్ కాలువ ద్వారా పంట పొలాలకు విడుదల చేశారు. దీంతో పంటలకు నీటి ఇబ్బందులు తొలగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు నర్రా వాసు, మండల ఉపాధ్యక్షులు నూతలపాటి వెంకటేశ్వరరావు, గొల్లపూడి రైతులు పాల్గొన్నారు.



అఖిల్ చంద్రను అభినందిస్తున్న దృశ్యం

ప్రేరణ తరగతులు

ప్రజాశక్తి - విసన్నపేట : తెల్లదేవరపల్లి ఎంపియుపి పాఠశాలలో విద్యార్థులకు ఎంఇఒ సుధాకర్ ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ తరగతులకు చంద్రుపట్ల ఎంపియుపి పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ 8వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్‌లో స్కాలర్‌షిప్ అర్హత సాధించిన వి.అఖిల్ చంద్ర ప్రసాద్, జి.సాయి అఖిల్‌కు వారు సాధించిన ర్యాంకుల పత్రాలను అందించి అభినందించారు. వి.అఖిల్ చంద్ర ప్రసాద్ శ్రేష్ఠ పరీక్షల్లో జాతీయ 607వ ర్యాంకును సాధించినందుకు గర్వంగా ఉందన్నారు. రిటైర్డ్ టీచర్ శారదా దేవి ప్రధానోపాధ్యాయులు రంగ, ఉపాధ్యాయులు గోదా రామారావు, లక్ష్మణ్, రాంబాబు పాల్గొన్నారు.

పుస్తకాలు వితరణ

ప్రజాశక్తి - గంపలగూడెం : దాతల సహకారంతో వచ్చిన నోట్ పుస్తకాలు విద్యార్థులకు అందజేసినట్లు గోసవీడు ఎంపియుపి పాఠశాల ఉపాధ్యాయులు చిన్నంశెట్టి వెంకటేశ్వరరావు తెలిపారు. గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు కొత్త రజనీకాంత్, మాజీ సర్పంచ్ శని కొమ్ము నాగేశ్వర్ రెడ్డి అందజేయగా, మాజీ ఎంపిటిసి, వార్డు మెంబర్లు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. పెన్నులు, స్కేళ్లు తదితరాలు విద్యార్థులకు అందజేశారు.

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు

ప్రజాశక్తి - తిరువూరు : బి టెక్ చదువుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన 17 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు బుధవారం తిరువూరులోని తన కార్యాలయంలో ల్యాప్‌టాప్‌లు అందజేశారు.

అనధికార ఫ్లాట్లు ధ్వంసం

నందిగామ : పోలీసులు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల ఆధ్వర్యంలో నందిగామ పట్టణ శివారు లో 8వ వార్డ్ పరిధిలో గత ప్రభుత్వం లో విలేకరులకు అనధికారికంగా కేటాయించిన ఫ్లాట్స్ ను మంగళవారం ఇరిగేషన్ శాఖ అధికారులు ధ్వంసం చేశారు. దీంతో నందిగామ లో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. ఒక పత్రిక విలేకరి గోవుల కోసం అని నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన గోవుల షెడ్‌ను పొక్లెయిన్‌తో ధ్వంసం చేశారు. దీనికి రాజకీయ రంగు పులుము కోవటంతో వివాదస్పదంగా మారింది. విలేకరి సుగుణ శేఖరరావు, అధికారుల మధ్య వాగ్వివాదం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే ను సుగుణ శేఖరరావు దూషించారని పేర్కొంటూ 7వ వార్డుకు చెందిన అధికార పార్టీ నాయకురాలు మహిళ దారెల్లి బుజ్జి, అనుచరులు సంఘటన స్థలానికి వచ్చి ఘర్షణ పడ్డారు. సుగుణ శేఖరరావుపై దాడి చేశారు. ఇరు వర్గాల మధ్య ఘర్షణ పడ్డారు. ఇరు వర్గాల వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశం హాలులో ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మతో కలిసి మచిలీపట్నం పోర్టు అభివద్ధి, జల్ జీవన్ మిషన్ పనులు, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల వినియోగం, మచిలీపట్నంలో డ్రైనేజీ, పారిశుద్ధ్య పనులు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన సమయానికి అప్పగించిన పనులను పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా జిల్లాకు తలమానికమైన మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రతివారం పురోగతి పనుల వివరాలను తెలియజేయాలని సూచించారు. పోర్టు నిర్మాణానికి సంబంధించిన భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి నీటి సరఫరాకు సంబంధించిన పైప్ లైన్ నిర్మాణ పనుల పురోగతిపై ఆయన ఆరా తీస్తూ పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. ప్రకాశం బ్యారేజ్ దిగువన ప్రతిపాదించిన రెండు బ్యారేజ్ ల నిర్మాణాల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మచిలీపట్నం నగరంలో డ్రైనేజీ, పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, నగరం పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కు సూచించారు. తొలిత పోర్టు సంబంధిత అధికారులు పోర్టు నిర్మాణ ప్రదేశంలో జరుగుతున్న అభివద్ధి పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు. పోర్టు ప్రాజెక్ట్ మొత్తం 16 బెర్తుల నిర్మాణం చేపట్టవలసి ఉండగా, తొలి దశలో నాలుగు బెర్తులను పూర్తి చేసే క్రమంలో సౌత్ బ్రేక్ వాటర్ నిర్మాణం రెండు కిలోమీటర్లు, నార్త్ బ్రేక్ వాటర్ నిర్మాణం 250 మీటర్లు, డ్రెడ్జింగ్, రోడ్డు రైలు మార్గం, కాంపౌండ్ వాల్, పోర్టు కార్యకలాపాల ప్రధాన భవనాల నిర్మాణాల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, బందరు ఆర్డీవో ఎం వాణి, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, డిపిఓ నాగేశ్వరరావు నాయక్, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి టి శివప్రసాద్, మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ తులసీదాస్, రైట్స్ టీం లీడర్ విశ్వనాథం, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ తేజేశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.



హెల్మెట్ ధరించకపోతే చర్యలు

ప్రజాశక్తి-బంటుమిల్లి: జూలై ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించకపోతే శిక్షార్హులు అని బంటుమిల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్, మండల న్యాయ సేవా సాధికార కమిటీ చైర్మన్ ఎం.భాస్కరరావు అన్నారు. బుధవారం రోడ్డు ప్రమాదాల నివారణ అంశంపై మండల న్యాయ సేవా సాధి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో భాస్కర్రావుతో పాటు తాసిల్దార్ వై రవికుమార్ పాల్గొన్నారు. స్థానిక కోర్టు వద్ద నుండి బంటుమిల్లి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు యాళ్ల సోమశేఖర్ (శ్యాంబాబు), పళ్లెం వీర వెంకటేశ్వరరావు, ఆర్ఐ శేఖర్, ఏఎస్ఐ చందన మురళి పాల్గొన్నారు.

కాలువల మరమ్మతులకు నిధులు మంజూరు

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ నియోజకవర్గంలో సాగునీటి చానల్స్ అభివృద్ధికి రూ.1.58కోట్లు మురుగునీటి డ్రైన్లలో తూడు, కాడ తొలగింపునకు రూ.90.30లక్షలు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఎకరా తడుస్తుందని, ఒక్క ఎకరా కూడా వర్షపు నీటితో మునగనివ్వనన్నారు. నియోజకవర్గ పరిధిలోని 8 నీటి చానల్స్ లో అభివద్ధి పనులకు రూ.1కోటి58 లక్షల55 వేలు, 5 డ్రైనేజీ కాల్వల్లో అభివద్ధి పనులకు రూ.90లక్షల 30వేల నిధులు మంజూరయ్యాయన్నారు. టెండర్ల దశ పూర్తి కాగా కాలువల్లో అతి త్వరలో ప్రారంభం కానున్న అభివద్ధి పనుల్లో ఎక్కడికక్కడ రైతులు భాగస్వామ్యులు కావాలన్నారు. రైతన్నలందరూ శ్రద్ధ వహించి కాలువల్లో, డ్రైన్లలో సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం అయ్యేలా ఎక్కడికక్కడ రైతన్నలు తమ సలహాలు, సూచనలు ఇవ్వాలని చెప్పారు. రైతన్నలకు ఇచ్చిన హామీ మేరకు కాలవల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్న పనులన్నీ సక్రమంగా జరిగేలా రైతన్నలు కూడా తమవంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే రాము కోరారు.

టిడిపి ఆఫీసుపై దాడి కేసులో 15 మంది అరెస్ట్


ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం టిడిపి కార్యాలయం పై దాడి చేసి ధ్వంసం చేసిన, కారును తగలబెట్టిన కేసులో 15 మంది నిందితులను అరెస్టు చేసినట్లు గన్నవరం డిఎస్పి జయసూర్య బుధవారం విలేకరులకు తెలిపారు. గన్నవరం స్టేషన్లో ఆయన నిందితులను విలేకరులకు చూపించి మాట్లాడుతూ 22-02-2023 తేదీన గన్నవరంలో గల టిడిపి పార్టీ ఆఫీసును తగలబెట్టినట్లుగా పార్టీ ఆఫీసు కంప్యూటర్ ఆపరేటర్ ముదునూరి సత్యవర్ధన్ ఫిర్యాదు చేశారన్నారు. ఈ కేసులో మూల్పూరి ప్రభుకాంత్, ఎ.ప్రేమ్ కుమార్, ఎర్రగళ్ల నగేష్, షేక్ కరిముల్లా, కొల్లి సుబ్రహ్మణ్యం, బుగ్గల రాజేష్, రామినేని రవి, మల్లవల్లి సాయి రాహుల్, షేక్ రబ్బాని, పగొల్లు సురేష్, బండారుపల్లి కోటేశ్వరరావు, పడమట నాగరాజు, దాసరి విజయ్ సాలి యోహన్, డి.వెంకన్న, మేచినేని విజయ్ కుమార్లను మంగళవారం అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఉయ్యూరు టౌన్ ఎస్ఐ గణేష్ కుమార్, ఆత్కూర్ ఎస్సై పైడిబాబు, కంకిపాడు ఎస్సై సందీప్, గన్నవరం ఎస్సై



శివప్రసాద్, ఉమెన్ ఎస్సై కనక దుర్గ, ఉంగుటూరు ఎస్సై రవిచంద్ర కుమార్ సహకారంతో గన్నవరం సిఐ ప్రసాద్ నిందితులను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. బుధవారం 15 మందిని గన్నవరం అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి డాక్టర్ శ్రీనివాసబాబు ఎఫ్ఐఆర్లో కాపీలో తప్పులు ఉండటంతో గమనించి రిమాండ్ను తిరస్కరించారు. తప్పులను సరి చేసి మరలా రిపోర్టు పెట్టాలని పోలీసులను ఆదేశించారు.

సిఎంను కలిసిన యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకారం అందించాలని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన వెంకట్రావ్ నియోజవర్గ సమస్యలపై వినతి



పత్రాన్ని అందజేశారు. పోలవరం కాలువ పరివాహక ప్రాంతంలో రైతులకు సాగునీరు అందించేందుకు పోలవరం కలువ పై 96 మోటార్లు ఏర్పాటు చేయాల్సి ఉందని ఇందుకోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారు. టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన బ్రహ్మ లింగయ్య చెరువును రిజర్వాయర్ గా అభివద్ధి చేసే ప్రక్రియ గత ప్రభుత్వం పక్కన పెట్టిందని సత్వరమే రిజర్వాయర్గా అభివద్ధి చేసే పనులు ప్రారంభించాలని కోరారు. ఏలూరు కాలువపై నియోజకవర్గంలో మూడుచోట్ల వంతెనలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. వెంకట్రావు విజ్ఞప్తి పై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

నోట్పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

బొడ్డపాడు మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచి మూడే శివశంకర్ చేతులమీదుగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, డైరీల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. హెచ్ఎం జయరాజు ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి రూ.5,600 సొంత నిధులు ఖర్చుపెట్టి పాఠశాల విద్యార్థుల కోసం ఉచితంగా డైరీలు, నోట్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్, ఉప సర్పంచ్ శివశంకర్, ఉపాధ్యాయులు నాగబాబు, సుమలత, రమాదేవి, సత్య లక్ష్మి, సునీత పాల్గొన్నారు.



విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి రాజా కళాశాల పూర్వ విద్యార్థులు ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థికి అండగా నిలిచారు. కళాశాల పూర్వ విద్యార్థి బత్తుల బాలు తన కుమార్తె ఇంజనీరింగ్ విద్యకు ఫీజు కట్టలేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ (1987 - 2020) ఆధ్వర్యంలో రూ.27 వేలు, 1990-91 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు రూ.13 వేలు, 1988 టెన్త్ బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థి (ఎన్నారై) ఎండూరి వెంకట కృష్ణ పాండురంగారావు మరో రూ.10 వేలు మొత్తం 50 వేల రూపాయలను అసోసియేషన్ వ్యవస్థాపకులు విశ్రాంత కళాశాల ప్రిన్సిపాల్ టి.సాంబశివరావు విద్యార్థి బత్తుల మహితకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, వార్డు సభ్యుడు అంబటి భువనేశ్వరరావు, అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గోవిందరాజుల అశ్వినీకుమార్, బీడీఆర్, నడకుదురు లీలాబ్రహ్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.



క్షయ నివారణపై సమీక్ష

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): క్షయవ్యాధిని అరికట్టడంలో వైద్య కళాశాలలు కీలక పాత్ర పోషించాలని మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.సుందరా చారి అన్నారు. కళాశాలలోని క్షయవ్యాధి నివారణ టాస్క్ ఫోర్స్ సమావేశం బుధవారం జరిగింది. జిల్లా వైద్యుల క్షయవ్యాధి నివారణ అధికారి డాక్టర్. ఎ. వెంకటరావు




ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలు వివరించారు. క్షయ వ్యాధి పరీక్షలు పెంచడం, తద్వారా అధిక కేసులను త్వరగా కనుగొని సరైన వైద్యం చేయడం ముఖ్యం అన్నారు. ఊపిరితిత్తులకు మాత్రమే కాకుండా ఇతర అవయవాలకు పాకే క్షయవ్యాధిని కనుగొనడంలో కళాశాల వైద్య నిపుణులు కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల అధిపతులు క్షయ నిర్ధారణ, చికిత్సకు సంబంధించిన అంశాలు చర్చించారు. ప్రభుత్వ సమగ్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్కుమార్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నంలోని స్థానిక లేడీ యామ్థిల్ జూనియర్ కళాశాలలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం చట్టాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి కె.వి రామకృష్ణయ్య మాట్లాడుతూ విద్య హక్కు, సమాచార హక్కు చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ డాక్టర్ బొడ్డపాటి దాస్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ గోవాడ ప్రశాంతి, కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ పాల్గొన్నారు.

పెట్టుబడి సాయంపై వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి: రైతు సంఘం ఆధ్వర్యంలో బంటుమిల్లి మండల తాసిల్దార్ వై.రవికుమార్కు బుధవారం వినతిపత్రం అందజేశారు. సిఎం ప్రకటించిన రైతు పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు రైతులకు, కౌలు రైతులకు ఇవ్వాలని, రైతు సేవా కేంద్రాల ద్వారా నాణ్యమైన కాంప్లెక్స్ ఎరువులు, ఎరువులు



ఇవ్వాలని, జింక్ సల్ఫేట్ , టార్పాలిన్లు 50 శాతం సబ్సిడీపై రైతులకు, కౌలు రైతులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్ధన్రావు, రైతులు గౌరిశెట్టి వెంకటేశ్వరరావు, వెంట్రపాటి శ్యామసుందర్, గౌరి శెట్టి నారాయణరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్లు బాగు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-గన్నవరం: బాపులపాడు మండలం బండారు గూడెం గ్రామంలో రోడ్లను బాగు చేయాలని సిపిఎం నాయకులు బర్రెలు బాబు పంచాయతీ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు, రోడ్లు, డ్రైనేజీలు నీట మునిగినట్లు తెలిపారు. రోడ్లపై మురుగు విలయతాండవం చేయడంతో ప్రజలు నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే మురుగు కాలవల్లో పూడికలు తీయించాలని, రోడ్లపై పడిన గోతులు పూడిపించాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఏ రోడ్డులో చూసిన మురుగునీరే కనిపిస్తుందన్నారు.

వాటర్ ట్యాంకుల పరిశీలన

ప్రజాశక్తి-ఘంటసాల: సురక్షితమైన తాగునీరు ప్రజలందరికి అందించాలని ఎంపిడివో బి.మారుతీ శేషమాంబ పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఘంటసాల మండలం తెలుగురావుపాలెం, శ్రీకాకుళం గ్రామాల్లో తాగునీరు సరఫరా చేసే వాటర్ ట్యాంకులను సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులతో కలసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మారుతీ శేషమాంబ వాటర్ ట్యాంకులను, తాగునీటిని పరిశీలించారు. అనంతరం ఎంపిడివో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పంచాయతీల్లో వాటర్ ట్యాంకులను క్లోరినేషన్ చేయడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగురావుపాలెం, శ్రీకాకుళం సర్పంచ్లు రాచూరి ప్రసాద్బాబు, ముప్పనేని రవిప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు అశ్విన్ కుమార్, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఎన్‌టిటిపిఎస్ ప్రమాద బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్‌టిటిపిఎస్‌లో జరిగిన ప్రమాదంలో గాయపడిన బాధితులను మంగళ వారం గొల్లపూడిలోని ఆంధ్ర హాస్పిటల్‌లో టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎన్‌టిటిపిఎస్‌లో జరిగిన దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిగేలా బాధితుల పక్షాన అండగా ఉంటామని తెలిపారు.

చర్చి నిర్మాణానికి సిమెంట్ అందజేత

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెంలో సిఎస్ఐ చర్చి నిర్మాణానికి 200 సిమెంట్ బస్తాలను టిడిపి యువ నాయకులు బొమ్మిన కోటేశ్వర రావు అందజేశారు. సిఎస్ఐ చర్చి నిర్వాహకులు పాస్టర్ విశ్వనాథంకు వాటిని అందించారు. ఈ కార్యక్రమానికి రెడ్డిగూడెం మండల టిడిపి అధ్యక్షుడు



ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి, కృష్ణాజిల్లా తెలుగు యువత నాయకులు పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ జానలపాటి వేణుగోపాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కొండపల్లి బాబు, చందా, మల్లాది పోతురాజు, పడిశాల చంటి పల్లెపాం వెంకయ్య, చంటి, పార్థు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

15న కృషి విజ్ఞాన కేంద్ర స్వర్ణోత్సవాలు

ప్రజాశక్తి - వత్సవాయి : భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐ.సి.ఏ.ఆర్) ఆధ్వర్యంలో విస్తరణ విభాగంలో 1974లో మొదటి కృషి విజ్ఞాన కేంద్రాన్ని పాండిచ్చేరిలో స్థాపించినట్లు డాక్టర్ కెఎల్ రావ్ కృషి విజ్ఞాన కేంద్రాల ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.కృష్ణం రాజు తెలిపారు. ఈ సందర్భంగా 15న స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి విజ్ఞానకేంద్రాలు జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భారతదేశం మొత్తం 731 కృషి విజ్ఞాన కేంద్రాలు 11 అటారి జోన్‌లో పనిచేస్తున్నాయన్నారు. ఎపిలో 23 కేంద్రాలు రైతు సేవలో పని చేస్తున్నాయన్నారు. అందులో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో 13 కేంద్రాలు, 4 డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యానవన విశ్వవిద్యాలయం, 1 శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, 3 ఎన్జీవో ఆధ్వర్యంలో, 2 ఐ.సి.ఏ.ఆర్ కేంద్రాలున్నాయని తెలిపారు. 12, 15వ తేదీల్లో గరికపాడు కేంద్రంలో నిర్వహిస్తామన్నారు. రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

21 బస్తాల బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండల కేంద్రంలో పట్టుబడిన 21 బస్తాల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు తెలిపారు. దొడ్డ సాయిరెడ్డి అనే వ్యక్తి చీమలపాడు నుండి తీసుకొచ్చిన రేషన్ బియ్యాన్ని మైలవరం దగ్గర ఉన్న నూకల మిషన్ ద్వారా నూకలు తయారీ కోసం సిద్ధం చేసుకున్నాడు.



నూకల తయారీ కోసం సిద్ధం చేసుకున్న బియ్యాన్ని తరలించే ప్రయత్నంలో చుట్టుపక్కల ఉన్న రెవెన్యూ వారికి సమాచారం అందించడంతో మంగళవారం అర్థరాత్రి బియ్యాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

డిమాండ్స్‌డే విజయవంతం

పలుచోట్ల నిరసనలు



గంపలగూడెంలో అధికారికి వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు

ఆల్ ఇండియా డిమాండ్స్‌డే సందర్భంగా పలుచోట్ల కార్మికులు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సంక్షేమ బోర్డు తిరిగి ప్రారంభించాలని పలు డిమాండ్లపై నిరసనలు వ్యక్తం చేశారు. ఆయా మండలాల్లో తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు.

ప్రజాశక్తి - విజయవాడ : కార్మికుల డిమాండ్స్ 'డే' సందర్భంగా జిల్లాలో పలుచోట్ల నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం సిఐటియు సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ లెనిన్ సెంటర్‌లో పెద్ద ఎత్తున కార్మికుల డిమాండ్స్‌పై ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని కార్మికులకు అండగా ఉండే కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా కేంద్రంలో బి.జె.పి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, తద్వారా కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆటో, ముఠా,బిల్డింగ్, షాపు, హోటల్, చిరు వ్యాపారస్తులు అంగన్వాడీ, ఆశా, ఇతర రంగాల్లో స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, ట్రాన్స్పోర్ట్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు, ఇతర రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల కార్మికుల సమస్యలను తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలను తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కారం చేయకపోతే రాబోవు కాలంలో పెద్ద ఎత్తున కార్మికుల్ని ఐక్యం చేసి అనేక ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటేశ్వరరావు, సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, మెడికల్ రిప్స్ రాష్ట్ర నాయకులు కృష్ణయ్య, జిల్లా నాయకులు శాస్త్రి, సిఐటియు సెంట్రల్ సిటీ నాయకులు ఎం.సీతారాములు, యం.బాబురావు, వై.సుబ్బారావు, టి.ప్రభుదాస్, సిహెచ్.మురళి, ఎం.హనుమంతరావు, ఎం.వి.రమణ, సుందర రామరాజు, పున్నారావు పాల్గొన్నారు. లెనిన్ సెంటరులో స్కీం వర్కర్ల ధర్నా

విజయవాడ లెనిన్ సెంటరులో స్కీం వర్కర్లు ధర్నా నిర్వహించారు. స్కీం వర్కర్ల పట్ల కేంద్రం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తోందని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్‌సిహెచ్.సుప్రజ, గజలక్ష్మి, సిఐటియు విజయవాడ సెంట్రల్ సిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.దుర్గారావు, ఎం.వి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులోనూ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి వెంకటేశ్వరావు, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.వి.కృష్ణయ్య, నాయకులు పి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్, స్థానిక తహసిల్దార్ కార్యాలయం, మండలంలోని బూదవాడ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆశ వర్కర్లు, పంచాయతీ వర్కర్లచే ఆందోళన చేపట్టారు. పట్టణంలో జరిగిన ఆందోళనలో ఆశ వర్కర్లు, ఐసిడిఎస్ కార్యకర్తలు, మధ్యాహ్న భోజనం ఏజెన్సీలు, మున్సిపల్ వర్కర్లు తదితర సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ పాత పింఛన్ స్కీమును అమలు చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని, స్కీమ్ వర్కర్లకు ప్రత్యేక గుర్తింపుని ఇవ్వాలని తదితర డిమాండ్స్ వివరించారు. **విజయవాడ అర్బన్ :** విజయవాడ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆశా వర్కర్స్ యూనియన్ నిరసన ధర్నా కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా శ్రామిక మహిళ నాయకురాలు ఎ.కమల మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరణ చేయొద్దని, డిమాండ్ చేస్తూ సిఐటియు గత పోరాటాల సాధించుకున్నారన్నారు. 44 రకాల చట్టాలని 4 లేబర్ కోడ్ కేంద్ర ప్రభుత్వం పెట్టడం చాలా దుర్మార్గమని లేబర్ కోడ్లు తక్షణమే రద్దు చేయాలని భవిష్యత్తులో ఐక్య కార్యచరణకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల్ని కార్మిక హక్కులని చట్టాలని ఉల్లంఘిస్తే భవిష్యత్తు ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు విబి రాజు, ఎన్.కోటబాబు, నాయకురాలు శ్రీలక్ష్మి, దయామని, జ్యోష్ణ తదితర ఆశ వర్కర్స్ కార్మికులు పాల్గొన్నారు. **మైలవరం :** సిఐటియు కార్యాలయం నుండి పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి సుధాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి.జ్యోతి, సిఐటియు మండల అధ్యక్షురాలు ఆర్‌వి.పుష్పకుమారి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన సిహెచ్.శారద, మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం కార్యదర్శి శేషమ్మ, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. **వీరులపాడు :** జుజ్జూరు గ్రామంలో గ్రామ సచివాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనగా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో పలు డిమాండ్లపై జుజ్జూరు రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. **ఇబ్రహీంపట్నం :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు డిమాండ్స్ డే సందర్భంగా స్కీం వర్కర్స్, అంగన్వాడీ, ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజనం పథకం కార్మిక యూనియన్ సభ్యులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడారు. కొండపల్లి హెచ్‌పి గ్యాస్ ప్లాంట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. **గంపలగూడెం :** స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనలో ఆశ వర్కర్లు, ఐసిడిఎస్ కార్యకర్తలు, మధ్యాహ్న భోజనం ఏజెన్సీలు, తదితర సంఘాలు పాల్గొన్నాయి. సిఐటియు మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడారు. అనంతరం వినతిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ రాధికారాణికి అందజేశారు. సిపిఎం మండల కార్యదర్శి గువ్వల సీతారామరెడ్డి, ఊటుకూరు కార్యదర్శి ఎన్.జె.చారి, వివిధ గ్రామాల వర్కర్లు పాల్గొన్నారు. **విసన్నపేట :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం అక్కడనుండి ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్ వద్దకు తరలివెళ్లారు. సిఐటియు నాయకులు విస్సంపల్లి నాగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞాన రత్నం అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు, వీఆర్‌ఏ సంఘం నాయకులు పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరు బోసు బొమ్మ సెంటర్లో అంగన్వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వర రావు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **వత్సవాయి :** కార్మికుల సమస్యలపై ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.రాము మాట్లాడారు. **రెడ్డిగూడెం :** అమర భవన్ నుంచి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు మండల అధ్యక్షులు కొండపల్లి పరమేశ్వరరావు ,ఆశ వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, పాల్గొన్నారు. తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. **ఎ.కొండూరు :** సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద స్కీమ్ వర్కర్లు, కార్మికు లతో ధర్నా నిర్వహించారు. అనంతరం వినతి పత్రం తహశీల్దార్ రియాజ్ హుస్సేన్‌కు అందజేశారు.



ఇబ్రహీంపట్నంలో నిరసనలో పాల్గొన్న ఆశా కార్యకర్తలు



మైలవరంలో ర్యాలీ



వీరులపాడులో వినతిపత్రం ఇస్తూ...



జగ్గయ్యపేటలో...



నందిగామలో...



విజయవాడలో సిఐటియు తూర్పు కమిటీ ఆధ్వర్యంలో...



రెడ్డిగూడెంలో...



తిరువూరులో...



వత్సవాయిలో...



ఎ.కొండూరు



విస్సన్నపేటలో...

హజ్ యాత్రికులలకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం: హజ్ యాత్రను ముగించుకొని ఆంధ్రప్రదేశ్ కు తిరిగి వచ్చిన హజ్ యాత్రికులకు గన్నవరం ఎయిర్‌పోర్టులో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ హాజయాత్రికులకు ఎటువంటి కష్టం రాకుండా ఎటువంటి ఆటంకాలు రాకుండా వారికి కావాల్సిన సౌకర్యాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రోజు హజ్ యాత్రను ముగించుకొని విజయవంతంగా తిరిగి వచ్చిన హజ్ యాత్రికులకు మంత్రివర్యులు ఫరూక్ గారు ఘనంగా వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హజ్ యాత్రికులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని వారికి హజ్ యాత్రికుల కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ హర్షవర్ధన్, హజ్ కమిటీ సీఈవో అబ్దుల్ ఖాదర్, టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.



హజ్ యాత్రికులకు స్వాగతం పలుకుతున్న మంత్రి ఫరూక్



క్రీడాకారునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నంలోని ఆర్కే విద్యాలయాల సంస్థలో బుధవారం విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ విద్యా వికాస నిపుణులు విడియాల చక్రవర్తిచే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కే విద్యాలయాల సంస్థ చైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ మంచి పుస్తకంతో స్నేహం జీవితంలో ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. అనంతరం ప్రపంచ స్థాయిలో జరిగే పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ పోటీల్లో పాల్గొనేందుకు క్రీడాకారుడు దోనే మురళీకృష్ణకు పది వేల రూపాయల చెక్కును అందజేశారు. ఆర్కే గ్రూప్ సంస్థల తరఫున చైర్మన్ బండి రామకృష్ణను ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి : సిఐ

ప్రజాశక్తి-గన్నవరం

ద్విచక్ర వాహనదారులు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని ట్రాఫిక్ సిఐ పెద్దిరాజు అన్నారు. బుధవారం దావాజీగూడెం నెట్టూర్ టెక్నికల్ ట్రైనింగ్ ఫౌండేషన్ (ఎన్‌టిటిఎఫ్) ప్రిన్సిపల్ డి.మహేందర్, మేనేజర్ కె.పద్మజా అధ్యక్షతన ట్రాఫిక్‌పై అవగాహనా సదస్సు జరిగింది. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పెద్దిరాజు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలన్నారు. 18 సంవత్సరాల్లోపు మైనర్‌లు బైక్ నడిపితే రూ.25 వేలు జరిమానాతో పాటు వాహన యజమానులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.


ఆగస్టులో రాష్ట్ర పద్మశాలీ సంఘం ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-ఘంటసాల: అఖిల భారత పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంత సంఘాల సంయుక్త నిర్వహణలో ఏపీ రాష్ట్ర పద్మశాలీ సంఘం ఆత్మీయ సమావేశం ఆగస్టు 11వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగుతుందని కోస్తాంధ్ర పద్మశాలీ సంఘ రాష్ట్ర అధ్యక్షులు జీ.వి.నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఘంటసాల గ్రామంలోని ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె జగదీష్ స్వగృహం ఆయన మీడియాతో మాట్లాడారు. చేనేత ఉత్పత్తులపై 18 శాతం జిఎస్టీని వెంటనే ఎత్తి వేయాలని అన్నారు. రావాల్సిన బకాయిలు చెల్లించాలని, చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రతీ చేనేత కార్మికుడికి రూ.24 వేలు ఇస్తానని చెప్పిందని, ఆదేవిధంగా మగ్గం కలిగిన కార్మికులకే కాకుండా రాట్నం తిప్పే వారికి, అచ్చులు అతికేవారికి, మెల పెట్టే వారికి, నూలు వేసే ఉప వత్తుల వారికి కూడా రూ.24 వేలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ అధ్యక్షులం అక్కల లీలా ప్రసాద్, చేనేత సెల్ కార్యనిర్వాహక సభ్యులు చిత్తరంజన్ సాయి, జిల్లా యువ ప్రధాన కార్యదర్శి కొడాలి శ్రీకాంత్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌సి కార్పొరేషన్ రుణాలు తిరిగి చెల్లించాలి : ఎమ్‌డి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాష్ట్రంలో ఎస్‌సి కార్పొరేషన్ ల ద్వారా రుణాలు తీసుకున్న లబ్ధి దారులు వెంటనే చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలని ఎస్ సి కార్పొరేషన్ వైస్ చైర్మన్,మరియు మేనేజింగ్ డైరెక్టర్ యస్. చిన రాముడు విజ్ఞప్తి చేశారు.బుధవారం ఆయన కృష్ణాజిల్లా ఎస్‌సి కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించి సంబంధిత అధికారులతో జిల్లాలో కార్పొర్షన్ ద్వారా తీసుకున్న, రుణాలు, చెల్లింపులు సమీక్ష చేశారు. అలాగే యన్‌యస్‌యఫ్‌డిసి, యన్‌యస్‌కెయఫ్‌డిసి రుణాలకు సంబంధించి లబ్దిదారుల నుండి పెండింగ్ లోను బకాయిలు వసూలుకు తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి పలు సూచనలు చేసారు. రుణాలు తీసుకున్న లబ్ధి దారులు తిరిగి చెల్లించినట్లైతే ప్రస్తుత ఆర్థిక సంవత్సరములో అర్హత కలిగిన నిరుపేద యస్.సి అభ్యర్థులకు వారి జీవనోపాధికై స్వయం ఉపాధి పథకముల మంజురుకై చేయుటకు అవకాశము ఏర్పడుతుందని కావున సిబ్బంది ఆ విధంగా కషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి కార్పొరేషన్ ఇంఛార్జి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జి.రమేష్ పాల్గొన్నారు.



అనుమానాస్పదస్థితిలో వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-అవనిగడ్డ: నాగాయలంక మండల పరిధిలోని మర్రిపాలెం గ్రామానికి చెందిన వద్ధురాలు బండ్రెడ్డి మోహిని స్వరాజ్యలక్ష్మి (75) అనుమానాస్పదస్థితిలో మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామంలో ఒంటరిగా నివసిస్తూ ఉండగా బుధవారం ఉదయం ఆమె ఇంటి సమీపంలోని చెరువులో శవమై కనిపించింది చెరువులో జారి పడిపోయి ఉంటుందని భావించిన గ్రామస్తులు ఆమె మతదేహాన్ని బయటకు తీసి ఇంటి వద్దకు చేర్చే క్రమంలో ఆమె మెడలో ఉండాల్సిన బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల నుంచి సమాచారం అందుకున్న అవనిగడ్డ డిఎస్‌పి మురళీధర్ సీఐ త్రినాథ్ అవనిగడ్డ ఎస్సై రమేష్ లు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. వృద్ధురాలు సహాయకురాలు గ్రామంలో లేదని ఆమె వచ్చిన తరువాత బంగారం విషయం తేలుతుందని మురళీధర్ తెలిపారు.దీంతో అనుమానస్పద మతిగా కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని డిఎస్పి తెలిపారు.

బడ్జెట్ కాగితాలకే పరిమితం కారాదు : సత్యబాబు

సభ్యులందరికీ మాట్లాడే అవకాశం కల్పించాలి : ముమ్మనేని

ప్రజాశక్తి-విజయవాడ : కార్పొరేటర్లకు కేటాయించిన బడ్జెట్‌ను కాగితాలకే పరిమితం చేయకుండా...ఆచరణలో అమలయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని సిపిఎం ఫ్లోర్ లీడర్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు అన్నారు. రూ. 30 లక్షల నుంచి 50 లక్షల వరకు పెంచాలని కోరుతూ టిడిపి సీనియర్ సభ్యులు ముమ్మనేని వెంకటప్రసాద్ తీసుకొచ్చిన ప్రతిపాదనపై జరిగిన చర్చల్లో సత్యబాబు మాట్లాడుతూ...ప్రతి డివిజన్‌లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలంటే తప్పని సరిగా వార్డు కార్పొరేటర్ బడ్జెట్ పెంచాల్సి ఉందన్నారు. ఈ నిధులను కాగితాల్లోనే చూపించకుండా...ఆచరణలో మంజూరయ్యేటట్లు, వాటిని నగరాభివృద్ధికి ఉపయోగపడే విధంగా అధికార వైసిపి పాలకవర్గం చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేట్ బడ్జెట్‌ను ఏ ఏడుకొచ్చిన బడ్జెట్‌ను ఆ ఏడాదిలోనే ఖర్చు చేసే విధంగా పనులు జరగాలని కోరారు. దీనిపై మేయర్ రూలింగ్ ఇవ్వాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వ కాలంలో రూ. 30 లక్షల కార్పొరేటర్ బడ్జెట్‌లో ఐదు పైసలు కూడా ఖర్చు చేయలేదన్నారు. ఏ పార్టీకి చెందిన కార్పొరేటర్ అయినా మాట్లాడించే సాంప్రదాయాన్ని అధికార వైసిపి మేయర్‌అలవరుచుకోవాలని కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ కోరారు. ఒక పార్టీ తరుపున ఒక్క సభ్యుడున్నా...అతనికిచ్చే గౌరవం, కౌన్సిల్‌లో మాట్లాడే సమయం ఇవ్వాలని కోరారు. గతంలో మాదిరిగా ప్రస్తుతం వైసిపి పాలకవర్గం వ్యవహరిస్తే కుదిరే పని కాదని, ఆ రోజులు పోయాయని ముమ్మనేని ఎద్దేవ చేశారు. దూకుడుగా వెళ్లినందునే ఈ నగరానికి చెందిన వైసిపి మాజీ ఎమ్మెల్యేలకు తగిన శాస్తి జరిగిందని అన్నారు. ఎమ్మెల్యేలుసైతం ప్రతిపక్ష కార్పొరేటర్లను కించిపరిచి మాట్లాడిన పరిస్తితి గతంలో చోటుచేసుకునేదని, ఇక ఆ పరిస్తితులు రాకూడదని టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి అన్నారు. వందల కోట్లు కార్పొరేషన్ బడ్జెట్ అని గొప్పలు చెప్పుకోవడమే తప్పా...కనీసంగా మునిసిపల్ కార్మికులకు నూనెలు, సబ్బులు, గ్లౌజ్‌లు, సరైన వేతనాలు ఇచ్చే పరిస్తితి లేకుండా పోయిందని ముమ్మనేని ప్రసాద్ మండిపడ్డారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఐఎఎస్ ఆఫీసర్స్, మంత్రుల ఇళ్లల్లో సైతం పారిశుధ్య కార్మికులతో పనులు చేయించుకుంటున్నారని బోయి సత్యబాబు ఆరోపించారు. వీరందరినీ వెనుక్కి రప్పించడంతోపాటు అదనంగా మరో రెండు వేల మంది పారిశుధ్య కార్మికులు అవసరమని అన్నారు. చెత్త పన్ను రద్దు చేయించాలని నగరపాలక సంస్త ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఒక తీర్మానం చేసి పంపించాలని సిపిఎంఫ్లోర్‌లీడర్ డిమాండ్ చేశారు. ఇదే అంశంపై కౌన్సిల్‌లో జరిగిన అనంతరం తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు మేయర్ తెలిపారు. మ్యాంగో మార్కెట్ తరలింపు అంశంపై పలువురు సభ్యుల మధ్య వాదనలు జరిగాయి. 34వ డివిజన్ పరిధిలో ఉన్న మ్యాంగో మార్కెట్‌ను నున్న మ్యాంగె మార్కెట్‌కు తరలించాలని సదరు వ్యాపారులు కోరిన దానిపై ప్రతిపాదనను పెట్టానని కార్పొరేటర్ బండి నాగేంద్ర పుణ్యశీల పేర్కొన్నారు. నిర్మాణాలు పూర్తి అయిన టిడ్కో గృహాలను వెంటనే లబ్దిదారులకు కేటాయించడంతో పాటు వివిధ దశల్లో ఉన్న గృహాలను పూర్తి చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

సన్యాసిరావుకు మాతృవియోగం

ప్రజాశక్తి-నందివాడ (గుడివాడ): నందివాడ మండల టిడిపి అధ్యక్షులు దానేటి సన్యాసిరావు మాతృమూర్తి దానేటి నాగమణి బుధవారం తెల్లవారుజామున మరణించారు. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు నందివాడ మండలం లక్ష్మినరసింహపురం గ్రామానికి వెళ్లి నాగమణి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సన్యాసిరావుని పరామర్శించారు.





చట్టబద్ధమైన పాలన సాగాలి : మండలి

ప్రజాశక్తి-చల్లపల్లి: అవనిగడ్డ నియోజకవర్గంలో ఇకపై చట్టబద్ధమైన పాలన జరగాలని, రూల్ ఆఫ్ లా అమలు కావాలని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అధికారులకు స్పష్టం చేశారు. చల్లపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ కోట విజయ రాధిక అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాదిరిగా తన హయాంలో తప్పులు జరిగితే ఊరుకునేది లేదన్నారు. మండల పరిషత్ టీడీపీ గెలిచిందని ఎంపీపీ, ఎంపిటీసీలకు ఏడాదిపాటు గౌరవ వేతనం ఇవ్వని అప్పటి ఎంపీడీవో వ్యవహారశైలిని గుర్తు చేశారు. ప్రజా ప్రతినిధులను అధికారులు గౌరవించాలనీ, గ్రామాల్లో రాజకీయాలతో సంబంధం లేకుండా అభివృద్ధే ప్రధానంగా అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు మోర్ల రాంబాబు, పిట్టు వెంకటేశ్వరమ్మ, ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి పాల్గొన్నారు.



ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు


ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్టణం మండల పరిధిలోని మచిలీపట్నం టౌన్‌లో ఉన్న విత్తనాలు, ఎరువుల దుకాణాలను స్టేట్ తనిఖీ బృందం బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విత్తన తనిఖీలో భాగంగా రాజేంద్ర ఎంటరప్రైసెస్ దుకాణంలో తనిఖీ నిర్వహించి అమ్మకానికి అనుమతి లేని విత్తనాలకు స్టాప్ సేల్స్‌కు ఆదేశించారు. ఈ తనిఖీలో వ్యవసాయ శాఖాధికారులు డిడిఎ ఎం.జగ్గారావు, ఐఒపి కె.వెంకటేశ్వర్లు, మాధురి కిరణ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: గరికపర్రు పాఠశాలలో విద్యార్థులకు పదివేల రూపాయల విలువ గల వస్తువుల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. పాఠశాలలో పని చేస్తున్న ఎస్ఎన్‌బిడి మల్లేశ్వరి తమ్ముడి కుమారుడు శ్రీరామ్ ఆస్ట్రేలియాలో ఉంటున్నాడని అతని పుట్టినరోజు రోజు సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్, స్వీట్స్, చాక్లెట్స్, పెన్ను లు,పెన్సిళ్లు పంపిణీ చేశారు.

మండలికి సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ: వైద్యులు, సిబ్బంది ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు బుధవారం. అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పెదకల్లేపల్లి పురిటి గడ్డ వైద్య అధికారులు బుద్ధ ప్రసాదును మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెదకల్లేపల్లి వైద్యాధికారులు డాక్టర్ కే హారిక, డాక్టర్ నంబూరి శ్రీరామ సాయి, ఉరిటిగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె విజయరావు, హెల్త్ సూపర్వైజర్ తోట సుధాకర్‌రావు, నందన్ పాల్గొన్నారు.



హరిప్రసాద్‌కు అభినందనలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: జనసేన పార్టీ శాసన మండలి సభ్యులుగా ఎన్నికైన పిడుగు హరిప్రసాద్‌ను జనసేన రాష్ట్ర కార్యాలయంలో బుధవారం మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ కలసి అభినందనలు తెలిపారు. అనంతరం ఇరువురు నాయకులు రాష్ట్ర రాజకీయాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, మండల అధ్యక్షులు గల్లా తిమోతి, యూత్ అధ్యక్షులు కూనపురెడ్డి ప్రసాద్, నాయకులు కంచర్లపల్లి రవి, వడ్డీ హరిసాయి, మండెల్లి మైకేల్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం

ప్రజాశక్తి - నందిగామ : పట్టణంలోని డివిఆర్ కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్యవైశ్య సంఘం నేత పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. ఆకుతోట ఓంబాబు లివర్, కామెర్లు, బోధకాలు తదితర అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా ఆయన భార్య నాగలక్ష్మి అభ్యర్థన మేరకు, మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఈ సాయాన్ని అందజేశారు. ఆర్యవైశ్యులు, వ్యాపార సంస్థల నేతలు కలిపి రూ.26వేలు అందజేశారు. నందిగామ ఆర్యవైశ్య సంఘంనేత, అన్నపూర్ణ సేవా సమితి అధ్యక్షులు పారేపల్లి సాయిబాబు, వాసవీ క్లబ్ జిల్లా ప్రతినిధి దుడ్డు నాగేశ్వరరావు, వాసవీ క్లబ్ అధ్యక్షులు కొత్తా నాగ ప్రభాకరరావుల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పర్యావరణానికి చెడు కలిగించే వ్యర్థాల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని, సమస్యలను క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలని గోరా సైన్స్ సెంటర్ డైరెక్టర్ జి.నియంత అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల గోరా సైన్స్ సెంటర్ ఆధ్వర్యంలో పర్యావరణ అవగాహనా కార్యక్రమం బుధవారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియంత మాట్లాడుతూ గాలి, నీరు, పరిసరాలు మనం విడుదల చేసే వ్యర్థాల వల్లనే కలుషితం అవుతున్నాయని అన్నారు. అనంతరం ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ అధ్యక్షురాలు రేష్మా జెల్లీ, పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలు ప్రారంభించారు. ఇంగ్లీషు, తెలుగులో 'పర్యావరణ సమస్యలు - రోజువారీ జీవితంపై వాటి ప్రభావం' అనే అంశంపై జరిగిన పోటీల్లో 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం, డాక్టర్ మను, సకల పాల్గొన్నారు.

తిరువూరులో ఫీవర్ సర్వే

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నగర్ పంచాయతీ 14 వార్డులో వైద్యారోగ్య సిబ్బంది బుధవారం ఫీవర్ సర్వే నిర్వహించారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రేష్మా బేగం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానికులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని, లార్వా వృద్ధి చెందకుండా దోమల నిర్మూలన చర్యలు చేపట్టాలని కోరారు. నివాస గృహాల చుట్టూ మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని, ఖాళీగా ఉన్న బిందెలు, డ్రమ్ములు, డబ్బాలు, పాత్రలు బోర్లించాలని, నివాస ప్రాంతాల్లో వాడేసిన పాలిథిన్ కవర్లు, కొబ్బరి బోండాలు, టైర్లు ట్యూబులు, పగిలిపోయిన కుండలు ఇళ్ళకు దూరంగా పడవేయాలని సూచించారు. ఇళ్ళ చుట్టూ ఖాళీ ప్రదేశాల్లోని పాలిథిన్ కవర్లు, కొబ్బరి బొండాలు, పనికిరాని సీసాలు ఆరోగ్య సిబ్బంది స్వయంగా తొలగించారు. భోజ నానికి ముందు తర్వాత సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి వేడిగా ఉన్న ఆహార పదార్థాలు భుజించాలని కాశి చల్లార్చి వడగట్టిన నీరు తాగాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కుంటే రోగాల బారిన పడకుండా ఉండొచ్చని సూచించారు. 8వ సచివాలయం హెల్త్ సెక్రటరీ పి. రమాదేవి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



నిల్వ ఉన్న చెత్తను తొలగిస్తున్న దృశ్యం

కిడ్నీ మార్పిడిపై ఆరోపణలు వాస్తవం కాదు

చికిత్స పొందిన రోగులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :
నగరంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతులున్న విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ జి.శరత్ బాబుపై వస్తున్న ఆరోపణలు నిజం కాదని, ఇవి చాలా అసత్యమైన ఆరోపణలని పేషెంట్స్ (రోగులు) యు.రామకృష్ణ, బి.జయశ్రీ, కె.నాగరాజు, జె.ఫణి లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం బందరురోడ్డులోని ఓ హోటల్‌లో విలేకరుల సమావేశం జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో గతంలో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించుకొని ప్రస్తుతం ఎంతో ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగిస్తున్న తమకు డాక్టర్ శరత్‌బాబు తమకు పునర్జన్మను ప్రసాదించిన ప్రత్యక్ష దైవంగా తాము చూస్తున్నామని వివరించారు. హాస్పటల్ స్థాపించిన నాటి నుండి శరత్ బాబు నేతత్వంలో సుమారుగా 300 కిడ్నీ మార్పిడి (ట్రాన్స్ ప్లాంటేషన్) ఆపరేషన్లు జరిగినట్లు తమకు సమాచారం ఉందన్నారు. ఇన్ని ఆపరేషన్లు చేసిన డాక్టర్ శరత్‌బాబుపై ఇప్పటివరకు ఎలాంటి ఆరోపణలు రాలేదని ఇప్పుడు రావటానికి దీని వెనుక కొందరు కావాలనే ఇటువంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కిడ్నీ ఆపరేషన్‌కు ఎంతో రాయితిని కల్పించారని తెలియజేశారు. ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లుగా కిడ్నీ మార్పిడి అనేది ఒక పద్ధతి లేకుండా జరగదని, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆపరేషన్ అనేది ఒక క్రమపద్ధతి ప్రకారంగా జరుగుతుందని చెప్పుకొచ్చారు. దీనిలో ముఖ్యంగా కమిటీ నిర్ణయించిన తరువాతే డాక్టర్లు కిడ్నీ మార్పిడి చికిత్స చేస్తారని కమిటీ నిర్ణయం లేకుండా ఎలాంటి కిడ్నీ మార్పిడి చికిత్సలు జరగవని ఇది వాస్తవమన్నారు. ఈ వాస్తవాన్ని గ్రహించి విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పై మరియు డాక్టర్ శరత్బాబుపై వస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నామని మీడియా ముఖంగా తెలియచేస్తున్నామన్నారు. ఈ విషయంపై త్వరలోనే ప్రభుత్వ అధికారులను కలిసి ఒక వినతి పత్రాన్ని ఇవ్వటానికి కూడా సంసిద్ధంగా ఉన్నామని తెలిరపారు.



మాట్లాడుతున్న రామకృష్ణ

ఉచిత ట్యూషన్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - తిరువూరు : చదువు ద్వారానే మట్టిలో మాణిక్యాలను వెలికితీయగలమని తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి కె.మోతీలాల్ నాయక్ అన్నారు. జన విజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో తిరువూరు రాజుపేట కొత్తకాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత ట్యూషన్ సెంటర్‌ను బుధవారం న్యాయమూర్తి ప్రారంభించారు. సందర్భంగా జెవివి మండల అధ్యక్షులు మో దుగు సుధాకర్ అధ్యక్షతన జరిగిన సభలో న్యాయమూర్తి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన కొన్ని సంవత్సరాల వరకు ప్రయివేట్, కార్పొరేట్ చదువులు లేవని, ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే ఉన్నాయని, వాటిలో చదువుకొని ప్రభుత్వ ఉద్యోగులుగా, శాస్త్రవేత్తలుగా, న్యాయ మూర్తులుగా కొనసాగుతూ సామాజిక దక్పథంతో పని చేస్తున్నవారు ఎందరో ఉన్నారని న్యాయమూర్తి పేర్కొన్నారు. అలాంటి వారిలో జనవిజ్ఞానవేదిక ఉండటం అభినందనీయమన్నారు. ప్రభుత్వ అందించే పథకాలను ఉపయోగించుకోవాలని మండల విద్యాశాఖాధికారి శ్యాంసుందరరావు ఆన్నారు. జె వివి జిల్లా గౌరాధ్యక్షులు డాక్టర్ వల్లభనేని రవీంద్ర, జిల్లా ప్రధాకార్యదర్శి ఎల్.గంగాధర్, జెవివి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్టు చైర్మన్ మేకల నాగేంద్ర ప్రసాద్, నాయకులు ఎం.హరికృష్ణ, డి.సుదర్శన్, పి.శీనయ్య, ఎం.రాంప్రదీప్, సైదులు, ఎస్.డి.శుభాని, పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు జి. అలివేలు మంగ పాల్గొన్నారు.



ట్యూషన్ సెంటర్ ప్రారంభిస్తున్న దృశ్యం

పార్కింగ్‌కు అనధికార వసూళ్లు... యుజిడి వ్యవస్థపై కౌన్సిల్లో చర్చ

ప్రజాశక్తి - విజయవాడ : పార్కింగ్ ఫీజుల పేరుతో సంబంధిత కాంట్రాక్టర్లు భారీ మొత్తంలో వసూలు చేసుకుంటూ విఎంసి రాబడికి గండికొడ్తూ... వాహనదారుల నుంచి నిర్ణయించిన ఫీజుల కన్నా అదనంగా ముక్కుపిండి వసూలు చేస్తున్నారని వీటన్నిటిపై సమగ్ర విచారణ జరిపించాలని పలువురు సభ్యులు కోరారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మీ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ ప్రశ్నోత్తరాల సెషన్‌లో సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు ప్రవేశపెట్టిన పార్కింగ్ స్థలాల లీజు అంశంపై పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. అధికారికంగా పార్కింగ్ స్థలాలను లీజుకు తీసుకోకపోయినా... పలువురు అండదండలతో వాహనదారుల నుంచి పార్కింగ్ ఫీజులు వసూలు చేసుకుంటూ భారీ మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారని, ఇదే రీతిలో రాజీవ్‌గాంధీపార్కు ఏరియాతో పాటు శనీశ్వరాలయం, విఎంసి ఎదురు రహదారిపై ఇలా పలు ప్రాంతాల్లో లీజు దారులు అడ్డగోలుగా ఫార్కింగ్ పీజులు వసూలు చేస్తున్నారని వీటిపై సమగ్ర విచారణజరిపించాలని సత్యబాబు డిమాండ్ చేశారు. ఇంటి పన్నులు, విఎల్‌టి ట్యాక్స్‌లు సక్రమంగా వసూలు చేయనందున భారీ మొత్తంలో విఎంసి రాబడికి గండిపడుతుందని, దీనిపై సమగ్రంగా విచారించాలని టిడిపి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. డిఫాల్టర్స్ పేరుతో నగరంలో 110 వరకు కోర్టు కేసులున్నాయని, వీటన్నింటిపై నగరపాలక సంస్థకు చెందిన స్టాండింగ్ కౌన్సిల్‌కు చెందిన అడ్వకేట్స్ ద్వారా కోర్టు కేసులు పరిష్కారానికి వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా విఎంసి చర్యలు తీసుకుంటే రాబడి వందల కోట్లలోనే వస్తుందని టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి అన్నారు. ఆస్తి పన్నుతో పాటు ఖాళీ స్థలాల పన్ను రాబట్టే విషయంలో అధికార వైసిపి పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు ధ్వజమెత్తారు. అధికారుల లోపం వలనే ఆస్తి పన్నులను పూర్తి స్థాయిలో వసూలు చేయలేకపోతున్నట్లు వైసిపి కార్పొరేటర్ జానారెడ్డి అన్నారు. సభ్యులడిగిన పలు ప్రశ్నలకు డిసిఆర్ సమాధానమిస్తూ 110 హైకోర్టులో...మరో 20 కేసులు లోయర్ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయని, ఖాళీ స్థలాల ఓనర్స్‌ను గుర్తించడంలో ఆచరణలో సమస్యలు ఎదురవుతున్నాయని, వీలయినంత త్వరగా పన్నులు సక్రమంగా వసూలు చేస్తామన్నారు. రూ.184.20 కోట్లు విఎల్‌టి ట్యాక్స్, రూ.39.70 కోట్లు ఆస్తి పన్ను ఇంకా వసూలు కావాలని అన్నారు. కోర్టు కేసుల ద్వారా సుమారు 176 కోట్ల వరకు వివిధ రకాల పన్నులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. యుజిడి వ్యవస్థపై జరుగుతున్న చర్చ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ... మూడు నియోజకవర్గాల పరిధిలో యుజిడి వ్యవస్త అధ్వానంగా తయారయిందని, మ్యాన్‌హెూల్స్ పొంగిపొర్లుతున్నట్లు సత్యబాబు కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. నగర వ్యాప్తంగా యుజిడి వ్యవస్త సరిగా లేదని మేయర్ అన్నారు. వన్‌టౌన్‌లోని కొండ ప్రాంతంలో యుజిడి వ్యవస్థ సరిగా లేక ఒక వ్యక్తి కూడా మృతి చెందిన ఘటన ఉందని టిడిపి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) అన్నారు. నిధుల కొరత, ఇతర పలు కారణాల వలన ఆయా డివిజన్లలో యుజిడి వ్యవస్థ ముందుకు సాగడం లేదని చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకరరావు అన్నారు. వైసిపి కార్పొరేటర్ జానారెడ్డి, ఇతర పలువురు కార్పొరేటర్లు ఇదే అంశంపై మాట్లాడారు.



సోనీ బీజెడ్ 53 ఎల్ టీవీలు విడుదల

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ :
సోనీ ఇండియా ఆధ్వర్యంలో బీజెడ్ 53 ఎల్ డిస్‌ప్లేతో సరికొత్త టీవీలను మార్కెట్లోకి ఆవిష్కరించినట్లు సంస్థ మేనేజర్ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. సోనీ వినూత్నమైన డిప్ బ్లాక్ నాన్ గ్లేర్ కోటింగ్ టెక్నాలజీతో అదనపు ఫీచర్లను టివి కలిగిఉందని తెలిపారు. 98 మోల్ సోనీ యొక్క ప్రస్తుత డీప్ ప్లాబక్ నాన్ గ్లేర్‌తో 55, 65, 75, 85 ఇంచిల టివిలను అన్ని ఎలక్ట్రానిక్ షోరూమ్స్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. బీజెడ్ 53 ఎల్ ప్రొఫెషనల్ బ్రావియా డిస్‌ప్లేతో కూడిన టివిలు ఈనెల 15వ తేదీ నుండి అన్ని షోరూమ్‌లలోనూ అందుబాటులో ఉంటుందని, ముందస్తు బుకింగ్స్ కూడా ఉన్నాయని తెలిపారు.

బ్లడ్ కేన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :
నిమ్రా ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఫార్మా-డి ఆధ్వర్యంలో బ్లడ్ కేన్సర్ మీద అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్దన్ మాట్లాడుతూ బ్లడ్ క్యాన్సర్ నివారించే స్టెమ్ సెల్ మార్పిడి ద్వారా బ్లడ్ కేన్సర్‌ను నయం చేయొచ్చని తెలిపారు. మిస్టర్ ప్రజిత్ సుధాకర్ ద్వారా కొత్త పద్ధతిని ఒక సెమినార్ రూపంలో పిల్లలకి వివరించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, ఫార్మా డిహెచ్‌ఒడి రాజేశ్వరి, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

రైతు బజారులో ఆకుకూరల కౌంటర్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రైతు బజార్ ఆకుకూరల కౌంటర్ ను బుధవారం మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు, టిడిపి పట్టణ కార్యదర్శి మైనేని రాధాతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు బజార్ లోపల సుమారు 166 కౌంటర్లు ఉండటం ఆ కౌంటర్లు సైతం ఇరుకుగా ఉండటంతో రైతుల అభ్యర్థన మేరకు ఆకుకూరలకు రైతు బజార్ కు ఆనుకొని రోడ్డు పక్కన ప్రత్యేకంగా రేకుల షెడ్డు ను ఏర్పాటు చేశారు. ఈ రేకుల షెడ్ లో 30 మంది రైతులు ఆకుకూరలు అమ్మేలా కౌంటర్లు ఏర్పాటు చేశారు. దీంతో ఆకుకూరలు అమ్మే రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతు బజార్ లో ఆకుకూరలు అమ్మే కౌంటర్లు బయటికి రావడంతో మరో 10 మంది కొత్తగా రైతు బజార్లో రైతులు కూరగాయల అమ్ముకునే అవకాశం ఏర్పడినట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ కె వి రమణ, సిబ్బంది మాధవి, రైతులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

